30294L

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 178

విజయవాడ, ఆదివారం 29—9—1968 THE ANDHRAPATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు



మంత్రుల సంఖ్య నిర్ణయంపై అఖిలపక్ష సంఘంలో విభేదాలు

శాసనసభ్యులసంఖ్యలో 10 శాతానికి 11 శాతానికి చవాన్ సుముఖత

కేంద్రంలో మంత్రుల సంఖ్య 50 కు మించరాదని ప్రతిపక్షాల పట్టుదల

మంత్రివరాల పరిమితిపై స్థూలంగా ఒప్పందం: వేర్పాటువాదార్లకు ఏడాదివరకు మంత్రిపదవులు యివ్వరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:

కేంద్రంలోను, రాష్ట్రాలలోను మంత్రివర్గాల పరిమాణంపై పరిమితి విధించాలని పార్టీల మార్పిడి వ్యవహారాన్ని పరిశీలిస్తున్న అఖిలపక్ష సంఘం నేడు స్థూలంగా అంగీకరించింది.

శాసనసభ మొత్తం సభ్యత్వంలో 10—11 శాతం మేరకు మాత్రమే మంత్రివర్గం వుండాలని దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ చెప్పారు.

పార్టీల మార్పిడిని నిరుత్సాహపరచడానికి పిలుగు రాష్ట్రాలలోను, కేంద్రంలోను మంత్రులసంఖ్యపై గరిష్ఠ పరిమితిని విధించే సూచనను సంఘం స్థూలప్రాయంగా అమోదించింది కాని పరిమితి ఎంత పెట్టాలన్న విషయంపై ఏకాభిప్రాయం కుదరలేదు.

మంత్రివర్గాల పరిమాణం, శాసనసభల లేదా పార్లమెంటు పరిమాణానికి అనుగుణంగా వుండాలని అంగీకరించారు.

45 నుంచి 50 వరకు మంత్రుల సంఖ్యను గరిష్ఠ పరిమితిని విధించాలని అధిక సంఖ్యాకులు అభిప్రాయపడ్డారు. అయితే ఖచ్చితమైన అంకెకు ఆమోదం తెలుపడంపలే దని దేశీయాంగ మంత్రి అన్నారు. సంఘం మొదట చర్చించినట్లుగా శాతం ప్రాతిపదికగా పరిమితి విధించడానికి ఆయన సుముఖత్వాన్ని వ్యక్తం చేశారు. అంటే ఎగువసభలుకాని రాష్ట్రాలలో శాసన సభలు వున్నచోట్ల వాటి పరిమాణంలో పది శాతం రెండు సభలు వున్నచోట్ల 11 శాతంగా మంత్రుల వుండాలి.

పరిపాలనా సంస్కరణల సంఘం మంత్రుల గరిష్ఠ పరిమితిని 45గా సూచించి వుండగా 50 అంకెకు శ్రీ చవాన్ ఎందుకు ఒప్పుకోవడం లేదో ఆశ్చర్యంగా వుందని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ మధులిమాయే అన్నారు. కేంద్రంలో మంత్రుల సంఖ్య 50 కి మించినందువల్ల రిటెంచ్‌మెంట్ జరుపవలసివస్తుందనా ? అని ఆయన ప్రశ్నించారు కాగా శాతం ప్రాతిపదికగా పరిమితి విధించాలన్న ప్రతిపాదనవల్ల అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లవంటి రాష్ట్రాలకు దెబ్బ తగులుతుందన్నారు.

తీవ్రమైన ఆరోపణలు చేయవలదని సభ్యునికి శ్రీ చవాన్ విజ్ఞప్తి చేశారు. ఖచ్చితంగా 50 అంకెకు తాను అంగీకరించబోనన్నారు.

శాసన సభల బలం 100 కు తక్కువగా వున్నచోట్ల మంత్రుల సంఖ్యకు గరిష్ఠ పరిమితి 15 శాతం వుండవచ్చునని సంఘం అభిప్రాయపడింది.

మంత్రుల సంఖ్యపై గరిష్ఠ పరిమితి విధించాలంటే కూడా రాజ్యాంగాన్ని సవరించవలసి వుంటుంది.

పార్టీల మార్పిన వ్యక్తిని తిరిగి ఎన్నికల పోటీచేయనీయరాదనే ప్రతిపాదనకు సంఘంలో అనుకూలత లభించలేదు.

పార్టీ విధేయతను మార్చిన సభ్యుని సభా సభ్యత్వానికి, ఉపసభాపతిగానూ, శాసనసభ్యుడుగా అతడికి వచ్చే భత్యాన్నిమించి భత్యం వచ్చే ఏ యితర పదవిలోగాని నియమించరాదని సంఘం పేర్కొన్నది.

పార్టీ మార్పిన వ్యక్తికి మంత్రి పదవికి సంబంధించిన యితర పదవులలో యిచ్చే వేతనం, భత్యంపై నిర్దిష్టమైన ఆంక్షను విధించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ చేసిన సూచనను సంఘం

మిగతా 2 వ పేజీలో

కేంద్ర విధానానికి కేరళలో విరసన

కొత్తగా ఉద్యోగుల సత్యాగ్రహం

తిరువేంద్రం, సెప్టెంబరు 28: అధికార పక్షానికి ఉన్న ఎనిమిది పార్టీల ఐక్య సంఘటనకు చెందిన పాతుగురేమంది వలంటీరులు ఈ రాష్ట్రంలో గల వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఒకరోజు సత్యాగ్రహం జరిపారు.

తమకు ఉంటే కేంద్ర విధానానికి బహిరంగా యీ అసమ్మతిని తెలియచేస్తున్నట్లు ప్రెంట్ నాయకులు పేర్కొన్నారు.

జిల్లాల వారీ సత్యాగ్రహులు: తిరువేంద్రంలో 880, క్విలన్ లో 260, అలెప్పీ 228, కొట్టాయం 555, ఎర్నాకుళం 224, త్రిచూర్ 556, పాల్‌ఘాట్ 67, కాలికట్ 580, కన్నూర్ 798

కేరళలో బియ్యం రేషన్ తగ్గింపు

రాష్ట్ర ఆహారమంత్రి గౌరి ధృవీకరణ

తిరువేంద్రం, సెప్టెంబర్ 28:

నేటినుంచి కేరళలో బియ్యం రేషన్ నగానికితగ్గించి, మనిషికి రోజుకు 80 గ్రాములు చొప్పున ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఆహారమంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి నేడు ఇక్కడ ధృవపరచారు.

నిన్న సాయంత్రం న్యూఢిల్లీనుంచి తిరిగి వచ్చిన శ్రీమతి గౌరి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ చర్య తీసుకోవడం తప్ప గత్యంతరం లేదన్నారు.

గత 14 వారాలుగా (జూన్ 23 నుంచి సెప్టెంబరు 28 వరకు) రాష్ట్రంలో బియ్యం రేషన్ పూర్తిగా, అనగా మనిషికి రోజుకు 160 గ్రాములు చొప్పున ఇస్తున్నారు.

జూన్ 2వ తేదీనుంచి 22 వ తేదీవరకు మామూలూరాల పాలు 120 గ్రాములు చొప్పున ఇచ్చారు.

అక్టోబరు నెలనికిగాను 55 వేల టన్నుల బియ్యం కేటాయించినట్లు కేంద్ర ఆహార మంత్రి ప్రకటించినా, ఆ సరుకు యాభై దేశాలనుంచి రావలసి ఉన్నట్లు తమకు తెలిసిందని శ్రీమతి గౌరి చెప్పారు. "ఈ నాటి ఆలస్యం కారణంగా, ఆరు అవునుల బియ్యం రేషన్ పద్ధతిని కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రకటించజాలదు. మూడు వారాలపాటు మూడు అవునుల చొప్పున బియ్యం సరఫరా చెయ్యాలన్నా కనీసం 40 వేల టన్నుల సరుకు కావలసి వస్తుంది" అని ఆమె వివరించారు.

కేరళలో తగినంతగా నిల్వలు ఉన్నాయని కాంగ్రెసువారు చేసున్న వాదం "కేవలం అర్థంపర్థంలేనిదే" నని ఆమె కొట్టివేశారు

గత 13 మాసాలలో రాష్ట్రానికి బకాయిపడిన 3 లక్షల టన్నుల ఆహారధాన్యాల విషయంలో కేంద్ర ఆహార మంత్రి వద్దనుంచి రావలసిన ప్రత్యుత్తరం రాలేదని శ్రీమతి గౌరి తెల్పారు.

విదేశాలనుంచిగాని, దేశంలో ఏ ప్రాంతంలోనైతే ఆ ప్రాంతంనుంచిగాని బియ్యం సరఫరా చేసేందుకు అనుమతించవలసిందని రాష్ట్రప్రభుత్వం సూచనను కేంద్రం ఆమోదించలేదని ఆమె చెప్పారు. వస్తు మార్పిడి పద్ధతిన బర్మాకు తదితర దేశాలకు రొయ్యలు ఇచ్చి బియ్యం పుచ్చుకోవాలని నేను చేసిన సూచన విని శ్రీ జగ్జీవన్‌రామ్ చిరునవ్వి నన్ని పూరుకున్నారు" అనికూడా శ్రీమతి గౌరి తెల్పారు. (యు.ఎన్.ఐ.)

బెంగుళూరు, సెప్టెంబరు 28: గర్భస్రావాలను చట్టబద్ధం కావించే శాసనం బాలికల వివాహ వయఃపరిమితి 16 నుంచి 18 సంవత్సరాలవరకు పెంచే శాసనాలను తాను వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ ఇక్కడ పేర్కొన్నారు.

పూర్వ జర్మనీపై దాడికి బాన్ సైనం సన్నాహాలు?

సోవియెట్ పత్రిక 'రెడ్ స్టార్' ఆరోపణ

మాస్కో, సెప్టెంబరు 28:

పశ్చిమ జర్మనీ సాయుధబలాలు తూర్పు జర్మనీపై దాడికి సన్నాహాలు చేస్తున్నవని సోవియట్ రక్షణ మంత్రిత్వశాఖ పత్రిక నిన్న ఆరోపించింది.

ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటంద్వారా వెంటనే తన మిత్రదేశాల జోక్యాన్ని పట్టిన జర్మనీ పొందగలదని రెడ్‌స్టార్ పేర్కొన్నది.

పశ్చిమజర్మనీలో సాగుతున్న రక్షణ విన్యాసాలు రక్షణ ప్రయోజనానికి ఉద్దేశించినవి కావని, శత్రురక్షణ వ్యూహాలను చేదించడానికి సన్నాహాలుచేయడమని ఈపత్రికలో ఆరోపించింది.

ఈ పరిస్థితిని సోవియట్ యూనియన్ సన్నిహితంగా పరిశీలిస్తున్నదని, తగిన నిర్ణయాలకు వస్తున్నదని రెడ్‌స్టార్ తెలిపింది.



జాతి బలమే దేశానికి రక్ష: ఇతరుల హామీలు నిరర్థకం

ఉరుగ్వే పార్లమెంటులో శ్రీమతి గాంధీ స్పష్టీకరణ: భారత విబంధ విధానంపై ప్రధాని వివరణ

మాంటెవిడో, సెప్టెంబర్ 28:

"ఒక దేశం భద్రత ఆ దేశం పొంతి జాతి బలంపైనా సంకల్పంపైనా ఆధారపడి వుండాలి ఇతరుల హామీల వల్ల అంత ప్రయోజనం లేదు" అని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇక్కడ ఉరుగ్వే పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో చెప్పారు.

శ్రీమతి గాంధీ తొలుత అధ్యక్షుడు జార్జి పాచెకో ఆరెకోతో సమావేశమైనారు. తర్వాత జాతీయయోధుడు జనరల్ ఆర్టిగాస్ సమాధిపై పుష్పగుచ్ఛాన్ని వుంచారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎనిలియో సేమక్స్ అమరుతో సమావేశమైనారు.

పీడిత పార్లమెంటు సమావేశంలో మాట్లాడుతూ భారతదేశపు విబంధ విధానాన్ని, ఆర్థికంగా, సాంఘికంగా దేశాన్ని అభివృద్ధి చేయడానికి జరుగుతున్న కృషిని వివరించారు.

"జాతిబలం, స్వేచ్ఛాజీవులయిన ప్రజల సంకల్పబలంకంటే దేశానికి గొప్ప భద్రత యింకోటిలేదు. ఇతరుల హామీల అనేటటువంటివి చివరకు నిష్ప్రయోజనమవుతాయి" అని ఆమె చెప్పారు.

ఉరుగ్వే ఉపాధ్యక్షుడు డాక్టర్ అల్బర్టో అబ్దాలా దక్షిణ అమెరికా రాజకీయనేతలకు అంతాటయిన దోరణిలో గడభిరోప వ్యాసమిస్తూ భారత స్వాతంత్ర్య సమరంలో గాంధి, నెహ్రూ ప్రాంతాలను గురించి చెప్పారు. భారత్‌ను అభివృద్ధిపరచడంలో శ్రీమతి గాంధి ఎదుర్కొంటున్న సమస్యలను నిరాయుధీకరణను సాధించవలసిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

నిరాయుధీకరణ మూలంగా వినాశనానికి దారి తీసే ఆయుధాల పోటీకి ఖర్చుపెట్టే మొత్తాలను శాంతియుతమైన ఆర్థికాభివృద్ధికి వెచ్చించవచ్చునని ఆయనన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి పార్లమెంటులో చేసిన ప్రసంగంలో భారత స్వాతంత్ర్యోద్యమం చరిత్రను, పురాతన ప్రజాస్వామ్య పద్ధతులను మెరుగుపరచి, వాటికి ఒక సాంఘిక ప్రయోజనం కల్పించి, భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి భారతీయ నాయకులు చేసిన కృషిని వివరించారు.

ఆర్థిక పురోగతిని సాధించడానికి భారత దేశం తీసుకున్న వివిధ చర్యలను కూడా విశదీకరించారు.

మేము సాధించవలసినది ఇంకా చాలా వున్నది. అయితే విదేశీ పాలనలో అనేక సంవత్సరాలు గడచిపోయినందువల్ల మా ప్రజలకు ఆధునికయుగంప్రయోజనాలనుఅందజేయడానికి వీలుగా శాస్త్రీయ, సాంకేతిక రంగాల పోటీలో ప్రవేశించడానికి, వీలయినంత త్వరలో ఆర్థిక పురోగతిని సాధించడానికి మేము కృత నిశ్చయంతో వున్నాము" అని ఆమె చెప్పారు.

భారత విదేశాంగ విధానం గురించి వివరిస్తూ ఇలా అన్నారు:

ఒక దేశం ఇంకో దేశం ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొన్నట్లయితే శాంతిని సాధించజాలము. శాంతి, సుహృద్భావం అనే కుటుంబానికి తప్ప ఇంకో కూటమిలో సభ్య దేశం కావాలని మేము వాంఛించడం లేదు. మా విబంధ విధానానికి అర్థం యుక్తాయుక్త విచక్షణనుంచి తప్పుకోవడం అని కాదు. ఏది మంచో ఏది చెడో స్వేచ్ఛగా నిర్ణయించుకోవడం దాని అర్థం. సైనిక కూటములు భారత్ వ్యతిరేకిస్తోంది. ఈ కూటములు ఉద్రిక్తతలను తగ్గించడానికి బదులు హెచ్చిస్తాయి. జాతిబలం, స్వేచ్ఛాయుతమైన ప్రజానీకం సంకల్పాన్ని మించిన రక్ష ఇంకోటి లేదని మేము విశ్వసిస్తాము. ఇతరులు మన రక్షణకోసం యిచ్చే హామీలు తుదకు నిష్ప్రయోజనమవుతాయి" అని శ్రీమతి గాంధి చెప్పినప్పుడు సభ్యులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి నిన్న మధ్యాహ్నం ఉరుగ్వే అధ్యక్షుడు పాచెకో, ఆయన మంత్రివర్గ సభ్యులతో సమావేశం జరిపారు. పార్లమెంటు అధ్యక్షుడు డాక్టర్ అల్బర్ట్ అబ్దాల్దేను కూడా కలుసుకొన్నారు. పీడిత అధ్యక్షుడు, ఆయన సతీమణి యిచ్చిన విందుకు హాజరయ్యారు.

దుబాసీ ఏర్పాట్లలో లోపం

ఉరుగ్వే పార్లమెంటులో ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగాన్ని స్పానిష్ భాషలోకి అనువదించడానికి ఉరుగ్వే ఉపాధ్యక్షుని ప్రసంగాన్ని ఇంగ్లీషులోకి అనువదించడానికి

మిగతా 4 వ పేజీలో

వృత్తుల కల్పనకు రూ 86 లక్షలు

దుర్భిక్షం వల్ల పనిలేనివారి కోసం జిల్లా పరిషత్తులకు రాష్ట్రప్రభుత్వం మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28: దుర్భిక్షంవల్ల వృత్తులు కోల్పోయినవారికి పనులు కల్పించడానికి జిల్లా పరిషత్తులకు అక్టోబర్, నవంబర్‌లకు 86 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రీడ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణ

మిగతా 2 వ పేజీలో

సమ్మె చేసిన కేంద్ర సిబ్బందిపై సానుభూతి

తొలగించిన వారిని తిరిగి చేర్చుకునే విషయమై త్వరలో చవాన్ ప్రకటన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

ఈ నెల 19వ తేదీన జరిగిన సమ్మెలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులను తిరిగి చేర్చుకోవాలన్న విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ వచ్చే వారం ప్రకటించగలరని నేడిక్కడ తెలియవచ్చింది.

కేంద్ర సర్వీసులలో ఏలాంటి క్రమశిక్షణారాహిత్యాన్ని, అరాజకాన్ని ప్రభుత్వం సహించబోదని, సమ్మెలోపాల్గొనిన ఉద్యోగులంతా గట్టి చర్యలు గైకొనగలదని సమ్మెకు ముందు, ఆ తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం హెచ్చరించినప్పటికీ, ఉద్యోగులు నిబంధనలమేరకునని, మందగొడినని ఉద్యమాలను ఇప్పుడు విరమించినందున, దేశీయాంగమంత్రి పట్టుదల విడనాడి, ఉద్యోగులపై తీసుకున్న చర్యలను పునఃపరిశీలించడానికి సమ్మతి వెల్లడించినట్లు తెలియవచ్చింది. అయితే ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ మండలి నాయకులతో శ్రీ చవాన్ నిన్న సమావేశం జరిపినప్పుడు వారికి పై విధంగా హామీ మాత్రం ఇవ్వలేదు కాని ఉద్యోగుల ప్రతినిధుల విజ్ఞప్తిని, తన సహచరులతో సంప్రతించిన మీదట పరిశీలించగలనని చెప్పారు దీన్నిబట్టి శ్రీ చవాన్ వైఖరిలో మార్పు కలిగి

(మిగతా 8వ కాలంలో)

చక్కెర పంపిణీకి పాక్షిక కంట్రోల్

1969 సెప్టెంబరు వరకు కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

1968-69 లో కూడా చక్కెర పంపిణీపై పాక్షిక కంట్రోలు విధానం కొనసాగగలదని భారత ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అయితే చక్కెర మిల్లులనుంచి ఈ ఏడాది 60 శాతం చక్కెర మాత్రమే కంట్రోలు ధరకు పంపిణీకాబడు చేయ కొనేవారు. కాని అక్టోబరు నుంచి 70 శాతాన్ని ఇందు కొనవలసినదిగా కూడా కేంద్రం నిర్ణయించింది. మిగిలిన 30 శాతం మిల్లులు స్వేచ్ఛగా విక్రయించుకొనవచ్చు.

ఈ కొత్త విధానం 1969 సెప్టెంబరు 30 వరకు అమలులో వుంటుంది.

ఈ మధ్య జరిగిన ముఖ్య మంత్రుల సభలో చక్కెర పంపిణీ గురించి వ్యక్తమైన ఏకాభిప్రాయాన్ని దృష్టిలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాలు చేసింది.

ఈ నిర్ణయం ప్రకారం చక్కెర ఫ్యాక్టరీలకు మిగిలే 30 శాతం చక్కెరను, ప్రభుత్వం విడుదల ఉత్పత్తులకులోబడి, దేశంలో ఎక్కడైనా స్వేచ్ఛగా మార్కెట్‌లో విక్రయించుకోవచ్చు.

చక్కెర ఫ్యాక్టరీలనుంచి ప్రభుత్వం తీసుకునే 70 శాతం చక్కెరకు లెవీధరను—ఇప్పటివరకే ప్రకటించిన కనీస పు పెరుకు ధర (ప్రీంటాల్‌కు 7రూ.37పై—మనుగు 2.75పై) ప్రకారం నిర్ణయిస్తారు.

దేశంలో 1968—69లో చక్కెర ఉత్పత్తి పెరుగు తున్నందున మిల్లులనుంచి 70 శాతం తీసుకోవడంలో కంట్రోలు ధరకు ప్రజలకు విక్రయించే చక్కెర 1969 జనవరినుంచి పుష్కలంగా లభ్యంకాగలదని చెబుతున్నారు.

—:o:—

హైదరాబాద్‌లో పి. అండ్ టి. మండలి అసమగ్ర సమిక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 28 నిబంధనలమేరకు పని ఉద్యమాన్ని విరమించిన తంతి, తపాలా జాతీయ సమ్మెను నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి నేడు అసమగ్ర సమీక్ష జరిపింది. రేపు సమావేశమవుతారు.

ఢిల్లీనుంచి పరిష్కారాలు తెలుసుకోవడానికి చేసిన ప్రయత్నం ఫలప్రదంకాలేదని సమాజ్య లభ్యకూటలు శ్రీ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

(6 వ కాలం తరువాయి)

నట్లు భావించబడుతున్నది.

ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య సంబంధాలు బెడిసికొట్టరాదని, ముఖ్యంగా ఇంద్రప్రస్థ సంఘటన దృష్ట్యాతీరిగి సత్సంబంధాలు నెలకొనేటట్లు చేయాలని దేశీయాంగమంత్రి ఆందోళన చెందుతున్నారు.

ఇంద్రప్రస్థ సంఘటన ఫలితంగా తంతి, తపాలాశాఖలో వారం రోజులకు పైగా పనిలో తీవ్ర ఆటంకం ఏర్పడింది. సమ్మె విఫలమైనదని కేంద్రం అభిప్రాయపడింది.

శ్రీ చవాన్ తన మంత్రివర్గ సహచరులతో సమ్మెఅనంతర పరిణామాలను గురించి సంప్రతించడం ప్రారంభించారు. ప్రధాని, ఉప ప్రధాని విదేశాలలో ఉన్నందున ప్రస్తుతం లండన్‌లోవున్న ఉపప్రధాని మొరార్జీ సలహా తీసుకుని ఒక నిర్ణయానికి రావాలని చవాన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ చవాన్ శ్రీ మొరార్జీకి అత్యవసర వర్తమానంపంపారు. ఉపప్రధాని వచ్చనుంచి ఒకటి, రెండు రోజులలో సమాధానం రాగలదని భావిస్తున్నారు. దీన్ని బట్టి ఉద్యోగుల సమ్మె భారత ప్రభుత్వ వైఖరిలో సడలింపు వచ్చినదని భావించ బడుతున్నది.





యిదాల పెట్టి పుష్కలంగా సంపాదించండి
రు. 320 వెచ్చించి ఒక ప్రఖ్యాతపింగ్రూప్ హిందూ' 3 బ్యాండ్ ఆల్‌వేవ్స్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ వెంకు రు: 10 వంతున వెల్లించే వర్తకత పొందండి. వివరములకు:
wiss Television Co., (AFDM-10)
P. O. Box 1320, Delhi—6.

కావలెను

ఈ క్రింది సొసైటీలో మేనేజరు ఉద్యోగమునకు కామర్సు గ్రాడ్యుయేటుయై యుండి డబుల్ ఎంట్రీ బుక్‌కీపింగ్‌లో బాగా పరిచయమున్న వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం : 150—10—200. మరియు సొసైటీ నిబంధనలమేరకు కరువు భత్యము, శిక్షణపొందిన, అనుభవము వున్న అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. దరఖాస్తుదారులు స్వంతఖర్చులతో ఇంటర్వ్యూనకు హాజరు కావలసియుండును. యోగ్యతా పత్రములతో దరఖాస్తులను 20—10—68 తేదిలోగా ఎం, సీలేరు ప్రాజెక్టు కోసం రేటెడ్ స్టోర్సు, సీలేరుపోస్టు, వయా చింతపల్లి, విశాఖపట్నంజిలా వారికి పంపవలెను.

జిన్నూరు గ్రామపంచాయితి
మెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, నరసాపురముతాలూకా జిన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో నీటి సరఫరా పథకమునకు, కావలసిన పబ్లిక్‌టాపులు (Public Taps) దానికి సంబంధించిన విడిభాగములు, సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు నదరు గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారిచేకాని, వారిచే అనుమతి పొందిన మరియొకరిచేకాని, సదరు పంచాయతీ కార్యాలయమువద్ద 8—10—1968 తేదీ మంగళవారము మధ్యాహ్నము 4 గంటలవరకు వీసి కొనబడి అదేరోజు సాయంత్రము గం. 4—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. కట్టవలసిన ధరావత్తు రు.30—00. టెండరు షరతులు తదితర వివరములు ఆఫీసు పనివేళలలో స్వయముగాకాని లేక పోస్టుద్వారా కాని అడిగి తెలుసుకొనవచ్చును.

(సం) పాలూరి వెంకటేశ్వరరావు
కార్యనిర్వహణాధికారి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్

మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్ట్ టెండరు నోటీసు నెం. TP 43/68
దాఖలు చేయు ఆఖరు తేది
19-10-68 సా. 3 గం.

శ్రీశైలం ఆనకట్ట స్థలము వద్ద సమీపంలో మొత్తంగాను మరియు విడ్డాలలోను సప్లయి చేయుటకు మూపరం టెండింగ్ ఇంజనీరు, పీ డబ్ల్యూడీ, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే సీల్డు టెండర్లు ఆహ్వానింపబడును. సదరు టెండర్లు పైన తెలిపిన తేదీనాడు సా. 4 గంటలకు తెరువబడును టెండరు షెడ్యూళ్లు, మరియు ఇతర డాక్యుమెంట్లు పై అధికారి ఆఫీసునుండి తేది 1—10—1968 నుండి 19—10—1968 తేది సా. 3 గంటల వరకు సెట్టు ఒకటికి రు. 5-15 (అయిదు రూపాయలు పదునైదు పైసలు) డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి పొందవచ్చును. సదరు డిమాండ్ డ్రాఫ్టును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద, పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, శ్రీశైలం ప్రాజెక్టు, వారి పేరుమీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీశైలం ప్రాజెక్టు టవున్‌షిప్‌నందు చెల్లించబడునట్లు తీసి పంపవలెను. టెండరు షెడ్యూళ్లు సప్లయి చేయబడకున్నను లేక అడ్మినిస్ట్రేటివ్ కారణమువలన ఈ టెండరు స్కీము రద్దు చేయబడినప్పుడు తప్ప టెండరు షెడ్యూళ్ల ఖరీదు వాపసు చేయబడదు

ఎన్ జి. మాధవన్,
మూపరం టెండింగ్ ఇంజనీర్, పీ.డబ్ల్యూడీ మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ

ఏలూరు క్లోరో ఆర్గనైట్రిక్ సబ్ రిజిస్ట్రార్ బదిలీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28: ఏలూరులోని మహారాష్ట్ర సబ్ రిజిస్ట్రార్ శ్రీ వై. పాండురంగస్వామిని దుష్ప్రవర్తన ఆరోపణలపై విధులనుంచి బర్తరఫ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆయన ఆదాయానికి, సంపాదన అన్నులకు ఎక్కడా సంబంధం లేకుండా ఉన్నదని యీయనపై విచారణ జరిపిన సస్పెన్షన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. లవనీతి నిరోధకశాఖవారు యీ కేసును దర్యాప్తు చేశారు.

అమ్మకము

అన్నివిధాల ఉపయోగకరమైన విశాలమైన భవనము హైదరాబాద్ మొజాంజాహిమార్కెటు సమీపమున గలదు. ఒక లక్షకుపైన ఆఫరు సరిచేసింపబడును. వివరములకు—
ఎం. ఎ. అహమ్, పి.బి.నెం.52, విజయవాడ.

ఏజెంట్లు కావలెను

యస్.ఏ.యస్. (S A F.) క్లెన్సింగ్ పౌడరుకు సబ్‌ఏజెంట్లు కావలెను. వ్రాయండి: ఆల్‌టిన్ ఏజెన్సీస్, 298, లింగిచెట్టి వీధి, (2nd Floor) మద్రాస్—1. మద్రాస్ కేరళ, ఆంధ్ర పరియు మైసూరుస్టేట్లకు డిస్ట్రిబ్యూటర్లు.

కావలెను

అనుభవము, సౌకర్య త్యుగల స్పిన్నర్లు, సింగిల్స్ సైడర్లు మరియు కార్డ్ టెంటర్లు కావలెను. దరఖాస్తుదారు తమకుగల అనుభవమును, కోరు జీతము వగైరా వివరములో మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రా కాటన్ మిల్స్ లిమిటెడ్, ప్రొద్దుటూరు పోస్టు, కడపజిల్లా (ఏ.పి)కి దరఖాస్తు చేయవలెను

ఆర్టిలరీ ఆర్డ్‌నెన్స్ వైఫ్ శిక్షణ

కుటుంబ నియంత్రణ కార్యక్రమము క్రింద, భారతప్రభుత్వముపారిచే ప్రతిపాదింపబడి, ఆంధ్ర మహిళాసభ నర్సింగ్‌హోమ్ మద్రాస్—28 యందు తెలుగుభాషలో 2 యేండ్లకాలము, 1968 డిసెంబరు 1 వ తేదీనుండి నడుపబడగల పై శిక్షణ కోర్సు నందు చేరుటకై నిర్ణీత ఫారములో స్త్రీ అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు: iii వ ఫారములేక viii వ తరగతి పరీక్ష అయి, 31—7—1968 తేదీనాటికి 17 యేండ్ల వయస్సు నిండి యుండవలెను. మనియార్డరుద్వారా రు. 3/— చెల్లించి మెడికల్ సూపరింటెండెంటు, ఆంధ్ర మహిళాసభ నర్సింగ్‌హోమ్, మద్రాస్—28 వారినుండి ప్రస్పెక్టస్ మరియు నిర్ణీత దరఖాస్తు ఫారము పొందవచ్చును. నిర్ణీత ఫారములో దరఖాస్తులు అందుకొనుటకు కడపటి తేది 26—10—1968.

మెడికల్-సూపరింటెండెంట్.

4804
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : స్ట్రీట్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్ దిన్‌షాహాచార్‌డ్, బొంబాయి —1.
మద్రాసు/పోర్టు బ్లయర్
m. v 'అండమాన్స్'
పై నౌక మద్రాసు నుండి పోర్టుబ్లయర్‌కు 2—10—1968వ తేదీ సు. 12 గంటలకు బయలుదేరును.
నౌకలో యెక్కుయేర్పాటు 2—10—68తేదీ ఉ. 9 గంటలనుండి ప్రారంభింపబడును.
నౌక రేవు వదలుటకు 24 గంటలు ముందుగా ప్రయాణీకులు తమ టిక్కెట్లు తీసుకోవలెను.
ఏజెంట్లు :
కె. పి. వి. షేక్ మహమ్మద్ రవుథర్ & కో,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
పోస్ట్: 25756 తంతి : 'SHIPINDIA'
(5 Lines)



సమాచార శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ అధ్యక్షతను ఈ నెల 21 న హైదరాబాదులో ఆజాద్‌హింద్ తాత్కాలిక ప్రభుత్వం రజతోత్సవసభ జరిగినప్పుడు తీసిన ఫొటో.

బొగ్గు పెళ్లలిరిగిపడి
అరుగురి మృతి
ధన్‌బాద్ సమీపాన గనిలో దుర్ఘటన

ధన్‌బాద్, సెప్టెంబరు 28 : ఇక్కడకు 15 మైళ్ల దూరంలో ఉత్తర సలస్‌పూర్ బొగ్గుగనిలో నిన్న ఒక పెద్ద బొగ్గు పెళ్ల విరిగిపడి ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పొందియున్నారు.

ముక్కలు ముక్కలైన వారి మృతదేహాలను రక్షకబృందం మరపోరులో వెలికితీసింది.

పాడుపెట్టబడినదిగా భావించబడుతున్న ఆ గనివద్ద మృతుల బంధువులనుచూ చాలా మంది జనం గుమిగూడారు. ప్రమాదం పొందిన వ్యక్తులు గనినుంచి బొగ్గు ఎరుపరిస్తుండగా ఈ దుర్ఘటన సంభవించినట్లు అదిరో నిల్చిన కార్మికులు నారు ఇండియారు.

ఈ దుస్సంఘటన జరిగినచోట అత్యంత ప్రమాదకరమైనదిగా ధన్‌బాద్‌రోని గనుల భద్రత డైరెక్టరు జనరల్ శ్రీ ఆర్. బి. దేవ్ పీ. టి. ఇ. విలేఖరికి చెప్పారు.

—:o:—

హైదరాబాదులో గాంధీ శతజయంతి
అక్టోబరు 2 న ప్యాకేలాల్ చే ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 28: గాంధి సెమినార్ అధ్యక్షుడు ఇక్కడ జరుగనున్న గాంధి శతజయంత్యుత్సవాలను, మహాత్మా గాంధి క్రైస్తవేట్ కార్యదర్శిగా పని చేసిన శ్రీ ప్యారేలాల్ అక్టోబరు 2 వ తేదీన ప్రారంభిస్తారు.

గాంధిజి ప్రభోధాలను, తత్వాన్ని ప్రచారం చేసేందుకు ఈ సంస్థ (గాంధి సెమినార్) ఇటీవల ఏర్పాటు అయింది.

చెక్ వ్యవహారంలో జోక్యం తగదు
సమితి సర్వప్రతినిధి సభకు ప్రాగ్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి సెప్టెంబరు 28 : వార్సాకూటం దేశాలతో తమ సంబంధాల విషయంలో జోక్యం చేసుకోవలదని చెకోస్లొవాకియా నిన్న సమితి సర్వప్రతినిధి సభను కోరింది.

సోవియట్ నాయకత్వంలో తమదేశంపై ఎరిగిన దండయాత్ర అక్రమమని గతనెలలో భద్రతామండలిలో పేర్కొన్న చెకోస్లొవాక్ ప్రతినిధి జాన్‌ముజిక్, నిన్న మూర్ఖాలుదుర్గా, సమితి చార్టరుకు చెకోస్లొవాకియాలో మామూలు చేపడతారిస్తుతులు సెలకొనడానికి తోడ్పడబోదని అన్నారు.

భద్రతామండలి అజెండానుంచి ఈ అంశాన్ని తొలగించడం సందిగ్ధ తాను కోరిన విషయాన్ని ఆయన పునరుద్ఘాటిస్తూ, సమితి సంస్థ ఏదైనా ఈ అంశాన్ని పరిశీలించడానికి తన ప్రభుత్వం వ్యతిరేకిస్తుందన్నారు.

కొరియానుంచి అమెరికన్ సేనల ఉపసంహరణ జరగాలనికోరే అంశాన్ని సర్వప్రతినిధిసభ అజెండాలో చేర్చాలన్న కమ్యూనిస్టు దేశాల ప్రతిపాదనపై, ఆగస్టు 23 వ తేదీన — చెకోస్లొవాకియా ఆక్రమణ జరిగిన మూడు రోజుల అనంతరం—తాను సంతకం చేశానని ఆయన చెప్పారు.

"న్యాయం న్యాయమే, వాస్తవం వాస్తవమే. చెకోస్లొవాకియాలో పరిస్థితిని ఒక వ్యక్తియత్నగా ఎత్తివేస్తే వ్యతిరేకంగా ఉంటుందనుకోలేదన్నది నా అభిప్రాయం" అని ఆయన నివేదించారు.

ఇప్పుడు ప్రతినిధిగా ఉండటంలో పాలుపంచుకున్న చేర్చ విషయాన్ని పరిశీలన జరుగుతున్నప్పుడు అమెరికా ప్రతినిధి చేసిన ప్రస్తావన విమర్శలకు చెకోస్లొవాక్ ప్రతినిధి, రష్యన్ ప్రతినిధులు సమాధానమిచ్చారు.

అమెరికా ప్రతినిధి పిలియం బిల్యూకోలను ప్రసంగంలో, "వార్సాసైన్యాలు చెకోస్లొవాకియాపై దండయాత్ర జరిపిన తర్వాత మూడు, దక్షిణకొరియానుంచి అమెరికాసేనలు వైదొలగాలని మూడించే వార్సాదేశాల కైజం తమకు ఆశ్చర్యం కలిగిస్తున్న దన్నారు.

అమెరికా సైన్యాలు కొరియాను ఎంత మాత్రం ఆక్రమించుకోవ తేదని, సమితి విజ్ఞప్తిపై అని చెప్పినవని ఆయన చెప్పారు.

—:o:—

పుష్కర యాత్రికులకు
పాలు, నెయ్యి
పాల కార్డు హోల్డర్ల సమావేశంలో అసిస్టెంటు కమిషనర్ స్పష్టీకరణ

విజయవాడ, సెప్టెంబరు 28 : నిలువు వాడ పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని పాల కార్డు హోల్డర్లు యిక్కడ అంబేద్కర్ సమావేశపై విజయవాడ పట్టణ సరఫరా హోల్డర్ల అసోసియేషన్ స్థాపించారు.

పాల ప్రాజెక్టు అసిస్టెంటు కమిషనరు శ్రీ జయరాం ఈ సమావేశానికి హాజరై అవినీతికి పాల్పడ్డ తమ సిబ్బందిపైన, కార్డు హోల్డర్ల పైనా కఠినచర్యలు తీసుకొంటామని హామీ యిచ్చారు.

పట్టణంలోని పాలసరఫరా కేంద్రాలు పనిచేయనంతంగానూ, జయప్రదంగాను నిర్వహించబడటానికి పాలసరఫరాలో లోట్లు సరిదిద్దటానికి కార్డు హోల్డర్ల సహకారాన్ని అర్థించారు.

పాలసరఫరా కేంద్రాలలో పని చేస్తున్న వారి ప్రతినిధులు తమ కష్టనష్టాలను అసిస్టెంటు మిల్కు కమిషనరు గారికి మనవి చేసుకున్నారు. విజయవాడలోని పాల కేంద్రాలు అవసరాలు తీర్చిన తరువాతనే హైదరాబాదు మొదలగు ప్రాంతాలకు పాలు సరఫరా చేయబడుతాయని శ్రీ జయరాం హామీ ఇచ్చారు.

కృష్ణా పుష్కర యాత్రికులకు పాలు, పెరుగు ధారాళంగా సరఫరా చేయగలమని ఆయన స్వస్థం చేశారు.

యాత్రికులకు సౌకర్యంగా పెరుగు నుంతలో సరఫరా చేయగలమన్నారు.

ఈ అసోసియేషన్‌కు శ్రీయుతులు ఎ.వి.కృష్ణమూర్తి (అధ్యక్షులు), ఎం. పట్టాభిరామయ్య, ఎం. సుబ్బారావు (ఉపాధ్యక్షులు), బి. రాధాకృష్ణమూర్తి (ప్రధాన కార్యదర్శి), బి. హెచ్. వేంకట చలపతిరావు (కార్యదర్శి)గాను మరో 8మంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు.

ప్రస్తుతమున్న పాలసరఫరా కేంద్రాలలో రద్దీ తగ్గటానికి పట్టణంలోని ముఖ్య ప్రాంతాలలో అదనపు పాల సరఫరా కేంద్రాలు స్థాపించాలని, ముఖ్యమైన కేంద్రాల ద్వారా నెయ్యి సరఫరా కూడా ఏర్పాటుచేయాలని, వినియోగదారులు అరు యిబ్బంది పీలైనంత తక్కువ ఉండేట్లుగా సరఫరా చేసే కాలాన్ని సర్దుబాటు చేయించవలసిందిగా కోరారు. అప్పుడు కార్డులను రద్దు చేసి, నిజంగా అవసరమైనవారికి కొత్తకార్డులు జారీ చేయవలసిందిగా కోరారు.

శ్రీ బి. రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

—:o:—

న్యూయార్క్‌కు మొరార్జీ రాక

న్యూయార్క్, సెప్టెంబరు 28 : ప్రపంచ న్యాయక, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశాలకు హాజరయ్యేందుకు వాషింగ్టన్ వెడుతూ భారత ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు.

న్యూయార్క్‌లో ఉండగా శ్రీ దేశాయ్, ఇక్కడ ఒక ఆస్పత్రిలో విడిది పొందుతున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురైని కలుసుకుని పరామర్శిస్తారు. సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ శ్రీ దేశాయ్ గౌరవార్థం నిన్నరాత్రి విందు ఏర్పాటు చేశారు.

శ్రీ దేశాయ్ నేడు వాషింగ్టన్‌కు బయలుదేరి వెడుతున్నారు. అమెరికా విదేశాంగమంత్రి శ్రీ పీటర్‌సన్‌ను, ఆర్థికమంత్రి శ్రీ రాబర్ట్ మెకనామరాను ఆయన కలుసుకుంటారు.

పొగాకు బోరు ఏర్పాటు యోచన
కేంద్ర ఇంధనమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: తేయాకు బోర్డునంటిదే పొగాకు బోర్డు ఏర్పాటు చేసే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర వాణిజ్య ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖురేషి చెప్పారు. పొగాకు ఎగుమతి అభివృద్ధి మండలి కూడా యీ అంశాన్ని పరిశీలించింది. భారతదేశం ఏటా 30 కోట్ల విలువగల పొగాకు ఎగుమతి చేస్తుంది.

మధ్యప్రాచ్య దేశాలకు ఫిల్టర్‌టిప్డ్ బీడీలను ఎగుమతి చేసే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. భారతదేశం పండించే 780 లక్షల కిలో గ్రాముల పొగాకులో ఆంధ్రప్రదేశ్ 90 శాతం పండిస్తుంది. చేనేత సహకార సంఘాలపై గూడూరులో ఆదివారం ఆయుధ శాఖ ప్రత్యేక రిజిస్ట్రేషన్ ప్రభుత్వం ప్రకటించనున్నారు.

నిబంధనల మేరకే పని
రాష్ట్ర తంతి, తపాలా సిబ్బందిచే కోనసాగింపు

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబరు 28: సమ్మెను విరమిస్తూ కేంద్రప్రభుత్వంనుంచి రాష్ట్ర కార్యకరణ మండలిగాని, ఉద్యోగుల సంఘాలుగాని ఎలాంటి వర్తమానం రాకపోవడంవల్ల, రాష్ట్రంలోని తంతితపాలా సిబ్బంది నేడు కూడా 'నిబంధనల ప్రకారమేపని' ఉద్యమాన్ని పాటించారు. ఈ ఉద్యమం ప్రారంభమైన నేటికి పదిరోజులు.

ఇతర కేంద్రప్రభుత్వ కార్యాలయాలలో కూడా యిది కొనసాగింది.

ఉద్యమవలనంతపాత్రపడ్డవారిగా, ఆందోళన అరికట్టడానికి సంస్థలు ఉద్యోగులు ఎమి సాధనలో సమ్మె చేయగలరని సమితి కార్యాచరణనుండి ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల వ్యయం

హైదరాబాద్, సెప్టెంబరు 28: శ్రీశైలం ప్రాజెక్టుకు నాల్గవ పంచవర్ష ప్రణాళికలో 16 కోట్ల రూపాయలు కేటాయించారు. ఏని చురుకుగా సాగాలంటే ఈ కేటాయింపు చాలదు.

ఈ ప్రాజెక్టుకు ఈ ఏడాది కేటాయించిన 350 లక్షల రూపాయలలో 208 లక్షల 56 వేల రూపాయలు ఆగస్టు ఆఖరుకు ఖర్చు అయింది.

పోచంపాడు ప్రాజెక్టుకు ఈ సాలుకు కేటాయించిన 300 లక్షల రూపాయలలో ఆగస్టు మాసం ఆఖరుకు 121 లక్షల 43 వేల రూపాయలు వ్యయం అయింది.

నాగార్జునసాగర్‌కు ఈ ఏడాది ఆనకట్ట, కాల్వలకు కేటాయించిన 14 కోట్ల రూపాయలలో 428 లక్షల 85 వేలు ఆగస్టు మాసాంతానికి ఖర్చుచేశారు.

సంప్రతుల సంఖ్య
(1 వ పేజీ తరువాయి)

ఆమోదించింది.

ఒక సభ్యుడు పార్టీమారిన ఒక ఏడాదిలోగా తిరిగి ఎన్నికకు నిలబడి శాసనసభకు తిరిగి ఎన్నికయిన సందర్భంలో పై నిషేధం అతడికి వర్తించదు.

నేడిక్కడ జరిగిన సంఘం సమావేశానికి దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ అధ్యక్షత వహించారు.

ప్రధానమంత్రిగాని, రాష్ట్ర ముఖ్యమంత్రిగాని దిగువసభ సభ్యులై వుండాలని సంఘం నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని అమలు జరపాలంటే రాజ్యాంగాన్ని సవరించవలసి వుంటుంది. యిప్పుడువున్న నిబంధన ప్రకారం దిగువ సభ సభ్యుడుగానివ్వైక్తి ఆరుమాసాలపాటు పైన పేర్కొన్న పదవులలో వుండ వచ్చును

ఈ నిర్ణయం మూలంగా ఇప్పుడు పదవులలో వున్నవారికి ఎలాంటి దెబ్బ తగులరాదని సంఘం అంగీకరించింది.

దీనివల్ల ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకి ఊరట లభిస్తుంది శ్రీ అన్నాదురై మొదట పార్లమెంటుకు ఎన్నికై, ఆ తర్వాత రాష్ట్ర సార్వభౌమత్వాన్ని స్వీకరించి ఎగువసభ సభ్యులయినారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మొదట రాజ్యసభ సభ్యురాలయినా, ఆరునెలల కాలంలో లోక్‌సభకు ఎన్నికయ్యారు.

పార్టీల మార్పిడిని నివారించడానికి రాజకీయ పక్షాలకు ప్రవర్తనా నియమావళిని రూపొందించేందుకు పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలలోనువున్న వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతో ఒక సంఘాన్ని నియమించాలని సమావేశంలో నిర్ణయించారు.

వివిధపక్షాలు నియమావళిని రూపొందించాన్ని సంఘం అప్పుడప్పుడు సమావేశాలు పరిశీలన జరుపుతుంది. పార్టీల మార్పిడికి సంబంధించిన వ్యవహారాలపై తన అభిప్రాయాలను ప్రకటిస్తుంది.

"కొండా లక్ష్మణ్ సాంస్కృతిక నిధి"
54 వ జన్మదినోత్సవ సందర్భంగా ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28 రాష్ట్ర జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ 54వ జన్మదినోత్సవం సందర్భంగా, నేడు ఆయన భవనం "జలదృశ్యం"లో వివిధ ప్రజా సంస్థల తరఫున జరిగిన సభలో తెలంగాణాకు ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు—శ్రీ లక్ష్మణ్ చేసిన సేవలకు ఎలుపురు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా "కొండాలక్ష్మణ్‌బాపూజీ సాంస్కృతిక నిధి"ని ఏర్పాటు చేశారు. ఈ నిధిని మంత్రి ఇచ్చిన వెయిరూపాయలతోను ప్రారంభించారు

కొన్ని ప్రజాసంస్థల ప్రతినిధులు అప్పోన సంఘంగా ఏర్పడి, యీ సభను నిర్వహించారు ఈ సంఘానికి శ్రీ జి. చంద్రశేఖర్ అధ్యక్షులు. సభకు పలువురు ప్రముఖుల వాణి రయ్యారు.

శ్రీ లక్ష్మణ్ వేదికపై తమ సతిమణి డాక్టర్ శకుంతలాదేవితో కూర్చొన్నారు వీరికి వ్యక్తులు, సంస్థలు పూల మాలలు వేశారు

శాసన సభ్యుడు శ్రీ టి.అంజయ్య, డిప్యూటీ మేయరు శ్రీ కాశీరాం హైదరాబాదు పురవాలక కార్పొరేషన్ స్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనారాయణ. శ్రీయుతులు సత్యనారాయణ, బుచ్చిరెడ్డి, ప్రకాష్, సుందరరావు, టి. వి. రెడ్డి, కృష్ణంరాజు, పాపయ్య, మహమ్మద్ షమీరుద్దీన్ ప్రభృతులు శ్రీ లక్ష్మణ్ సేవలను వివరిస్తూ మాట్లాడారు.

సన్మానానికి శ్రీ లక్ష్మణ్ జవాబిస్తూ, తమ జీవితాన్ని ప్రజాసేవకు వినియోగించగలమన్నారు.

వృత్తుల కలస
(1వ పేజీ తరువాయి)

రావు ఆంధ్రపత్రిక ప్రతినిధి మా గ్రామంలో చెప్పారు.

శంటులో 20 లక్షలు యిప్పుడు ఉన్న రస్తాలను బాగు చేయడానికి వినియోగిస్తారని, 30 లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మతుకు 36 లక్షలు వంచినీటి పథకాలు పూర్తి త్రవ్వకానికి వినియోగిస్తారని శ్రీ సత్యనారాయణరావు అన్నారు.

అంతేగాక మన్య ప్రాంతాలలోను, కోస్తా ప్రాంతాలలోను జాలరి వారికి మత్స్య పరిశ్రమకు దోహదకారి అయిన రస్తాల నిర్మాణానికి వచ్చే రెండు మాసాలకు 20 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది.

అరకు, పాడేరు, శేకరుకుంట జిల్లాలలోని మన్య ప్రాంతాలు, రాజమండ్రి— మారేడుమిల్లి— చింతూరు ప్రాంతాలలో బాటలు లేని చోట్ల రస్తాలు వేయడానికి వినియోగిస్తారు.

మత్స్య పరిశ్రమాధికులకు ఇవ్వగోగోస్తాలు తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలలో కొత్తగా నెలకొల్పుతారు.

తిరుమలలో విమానాశ్రయం కోసం గట్టి కృషి
తమ వాటా ఇవ్వడానికి దేవస్థానం సంసిద్ధత: అధికారులతో డా॥ కె.ఎల్. రావు సంప్రతింపులు

(స్వకీయ విలేఖరి) తిరుపతి, సెప్టెంబరు 28:

తిరుమలలో విమానాశ్రయం నిర్మాణానికి తమ వాటా 15 లక్షలు యివ్వడానికి తిరుమల దేవస్థానం ధర్మకర్తలమండలివారు తీర్మానించారు.

న్యూఢిల్లీలోని పౌరవిమానయానశాఖ డైరెక్టర్ జనరల్‌కు యీ అంశాన్ని తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వం రెండుమండల ఎకరాల స్థలాన్ని ఉచితంగా యిచ్చింది. విమానాశ్రయానికి అప్రోచ్‌రోడ్డును కూడా ఏర్పాటు చేశారు.

పౌరవిమానయానశాఖ డైరెక్టర్ జనరల్‌తో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సంప్రతింపులు జరిపారు. కేంద్రపబ్లిక్‌వర్క్సు శాఖ అధికారులతో తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షునితోను, ఎక్జిక్యూటివ్ అధికారితోనుకూడా ఆయన సంప్రతింపులు జరిపారు. ప్రతిపాదనకు తుది రూపాయిచ్చే విషయంలో యీ సంప్రతింపులు జరిగాయి. దానిని పూర్తి విమానాశ్రయంగా రూపొందించడానికిగల అవకాశాలను తద్వారా సమకూరగల ప్రయోజనాలను వివరిస్తూ దేవస్థానం ధర్మకర్తల సంఘానికి లేఖ కూడా వ్రాశారు.

మద్రాసు, బెంగుళూరులనుంచి రోజూ మూడుసందల కారులు మన్నున్న దృష్ట్యా మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్‌ల విమానాశ్రయాలతో సంబంధం ఉండాలని భావించడం జరిగింది.

మద్రాసు, బెంగుళూరు హైదరాబాద్‌లను కలుపుతూ విమాన సర్వీసు నడుపటానికి ఇండియన్ ఎయిర్‌లైన్సు కార్పొరేషన్ సంసద్ధతను వ్యక్తపరచింది. అయితే ఆదాయం తగ్గితే దానిని దేవస్థానం భర్తీ చేయాలని కోరింది. ఎంతమొత్తం ఖచ్చితంగా తగ్గేదీ, నిక్కచ్చిగా ఎంతమొత్తం దేవస్థానం సహాయం చేయవలసి వున్నదీ తెలుపవలసిందిగా దేవస్థానం వారు కోరారు. ఏ తరుణంలో సహాయం చేయ వలసి వుంటుందో కోరారు. స్థల సేకరణ కోసం దేవస్థానంవారు 7435 రూపాయలు వెచ్చించి ఉన్నారు.

ప్రాథమిక అంచనాల ప్రకారం రు:3311650 రూపాయలు అవుతుంది. స్థలం అప్రోచ్‌రోడ్డు కాక యీ ఖర్చు కాగలదని భావిస్తున్నారు. ఒక సంవత్సరంలో పని పూర్తి కాగలదని భావిస్తున్నారు.

—:o:—

బొంబాయి - హైదరాబాద్ ప్రత్యేక గూడ్సురైలు

హైదరాబాద్, సెప్టెంబరు 28: త్వరితంగా సరుకులు రవాణా చేయదలచుకున్నవారి ప్రయోజనార్థం దక్షిణ మధ్య రైల్వేవారు త్వరలో అయిదు రోజులకొక పర్యాయం బొంబాయి—హైదరాబాద్‌ల మధ్య ప్రత్యేకగూడ్సు రైలును నడుపుతారు. ఇది ప్రతిష్ఠాకరమైన గూడ్సుగా పేర్కొంటున్నారు.

డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఇ. ఎన్. చక్రబర్తి ప్రైలంశాన్ని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి సమన్వయ సమావేశంలో పేర్కొన్నారు.

లాభసాటిగా లేని, తక్కువదూరంగల రైలు మార్గాలను ఎత్తివేసే అంశాన్ని ఆయన ధృవీకరించారు. నిజామాబాద్—బోధన్ వంటి మార్గాలుదీసికేందుకు రావచ్చు. తక్కువ దూరంప్రాంతాలనుంచి రోడ్డుద్వారా సరుకులను రైల్వేవారు రవాణా చేస్తారు.

తిరుపతికిసరిసరిలోగిని నడేవేఅంశం రైల్వే వారు పరిశీలిస్తున్నారు. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రైల్వేవారి తోడ్పాటు కావాలని అధ్యక్షుడు శ్రీ బనారసీలాల్ గుప్తా కోరారు.

ఆకాశవాణి

తేనుగులో వార్తలు: ఉ.7_00 మ. 1_50, సా.7_00.ఆంగ్లంలో వార్తలు ఉ.6_40, 8_00 మ.1.30, సా.6_00, రా.8_00

సోమవారం, సెప్టెంబరు 30

హైదరాబాద్ _ఎ
405.4 మీ
ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7 15 వేణువు 7.30 సంస్కృత పాటం 7.45 సంకీర్తనం 7.55 మాక్షి ముత్తావరి 8.30 బి. సరోజిని
మ. 12.30 కార్మికులు కార్యక్రమం 1.00 వేణువు 1 40 చిత్రసీమ
సా 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయక విషయాలు 7.15 గాంధిజీ ఆత్మకథ పదవ సమ 7.30 చిత్రసీమ7.45 విశాఖ తరంగిణి 8.30 బి. సరోజిని 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 జానపద గేయాలు 9.45 అమరభారతి 10.40 జన గణ మన.

హైదరాబాద్ _బి
కడప 333.3 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 5.55 నుండి రా. 10.40 వరకు
283 మీ
మ. 2.00 శాస్త్రీయ సంగీత 2.20

మధ్యప్రదేశ్‌లో ఉమ్మడిగా 16మంది మంత్రుల రాజీనామా

ముఖ్యమంత్రిగా రాజా నరేష్‌చంద్ర సింగ్‌ను తెచ్చే యత్నానికి నిరసనగా సంయుక్త విధాయక్ దళ్‌లో తీవ్ర విభేదాలు

భోపాల్, సెప్టెంబర్ 28 :

మధ్యప్రదేశ్‌లోని 16 మంది మంత్రులు నిన్న రాత్రి తమ రాజీనామాలను ముఖ్యమంత్రికి సమర్పించారు.

వీరు తమ రాజీనామాపత్రాలను దళ నాయకురాలు రాజమాతకు కూడా అందజేశారు.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ తాను ఏమి చేసినా, దళ్ శ్రేయస్సు దృష్ట్యానే చేస్తున్నానన్నారు.

అదృతనభావిలో ముఖ్యమంత్రి పదవిలో మార్పులు జరుగవని నిన్న జరిగిన చర్చలలో కుదిరిన ఒప్పందంపట్ల నిరసనగా ఈ 16మంది మంత్రులు తమ రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ జి ఎస్. సింగ్‌కు పంపారు.

నిన్న భోపాల్‌లో త్వరత్వరగా రాజకీయ పరిణామాలు సంభవించి తుదకు 16 మంది మంత్రులు రాజీనామా చేయడానికిదారితీసింది.

రాజీనామాలు చేసిన వారంతా మాజీ కాంగ్రెసు ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి పదవిలో శ్రీ జి ఎస్ సింగ్ మాత్రమే కొనసాగాలని, వీరు పట్టుపట్టారు. ఈ విషయంలో ఏలాంటి మార్పు జరగడానికి వీలు లేదన్నారు.

ముఖ్యమంత్రి పదవిలో మార్పు సమస్య 'వాయిదా' వేయబడిందన్న విషయమై ఈ మంత్రులు పూర్తి అసంతృప్తి వెల్లడించారు.

సమస్య వాయిదా వేయబడినట్లు కుదిరిన 'ఒప్పందాన్ని" ముఖ్యమంత్రి సింగ్, ఎస్. వి డి నాయకురాలు రాజమాత విజయరాజే సింధియాలు,సారంగర్‌రాజనరేశచంద్రసింగ్‌లో సుదీర్ఘమైన చర్చలు జరిపిన తర్వాత ప్రకటించారు దళ్‌లోని ఒక వర్గం ముఖ్య మంత్రి పదవికి రాజానరేశ్‌చంద్రసింగ్‌సు బలపరుస్తున్నది.

16 మంది మంత్రులు నిన్న రాత్రి ముఖ్యమంత్రి గృహానికి వెళ్ళి తాము రాజీనామాలు చేయదలచినట్లు చెప్పారు.

ఎస్ వి. డి. నాయకురాలు రాజమాతకు కూడా రాజీనామా పత్రాలు సమర్పించ దలచామని తెలిపారు.

రాజీనామా సమర్పించిన మంత్రులలో క్రీయుతులు గనేష్‌రావ్‌లనంత్ (కార్మికశాఖ) ఎస్. పి. శ్రీవత్సవ (పబ్లిక్‌వర్క్స్) రాజామహేంద్ర విరేంద్రబహదూర్‌సింగ్ (ప్రణాళికశాఖ(డాక్టర్ ఎల్. పి. రాయ్ (ఆరోగ్యం) శారదాచరణ్‌తివారి (స్థానిక స్వపరిపాలన) రఘుభూషణ్‌సింగ్ (అటవీశాఖ)

శ్రీ జి. ఎస్. సింగ్ ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగితే తాము కూడా రాజీనామా చేస్తామని ఈ మంత్రులు తమ లేఖలలో తెలియ జేశారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలన్న నిర్ణయాన్ని శ్రీ జి.ఎస్. సింగ్ విరమించుకోవాలని గట్టిగా కోరారు.

తొలుత ఈ మంత్రులు పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రి శ్రీవాత్సవ గృహంలోను కార్మిక మంత్రి శ్రీ అనంత్ గృహంలోను సమావేశాలు జరిపి మూడు సార్లు సుదీర్ఘ చర్చలు జరిపారు.

రాజానరేశ్‌చంద్రసింగ్‌ను గనుక ముఖ్య మంత్రి పదవిలోకి తీసుకువస్తే తాము ఆయన మంత్రివర్గంలో వుండరాదని ఈ మంత్రులు నిశ్చయించుకున్నట్లు తెలియ వచ్చింది.

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దల్‌లో తీవ్రవిభేదాలు ఉత్పన్నమైనవి.

తాను రాజమాత రాష్ట్రగవర్నర్‌ను కలుసుకుని సంభాషించిన తర్వాత తన గృహంలో జరిపిన పత్రికాగోష్ఠిలో శ్రీ సింగ్ మాట్లాడుతూ మంత్రివర్గంలో మార్పులు వుండబోవని తాము గవర్నర్‌కు స్పష్టంచేశామన్నారు.

శ్రీ బి. ఎస్. సింగ్ ఇంకా యిలా చెప్పారు :

"ముఖ్య మంత్రి పదవి నుంచి వైదొలగ తానని గత జనవరిలోనే చెప్పాను. తనకు వారసుని కోసం అన్వేషించమని కూడా ఎస్. వి. డి. నాయకురాలు రాజమాతను కోరాను. కాంగ్రెసు నుంచి వైదొలగి 'ప్రజా స్వాస్థ్యరక్షకులు' అనే పేరుతో పార్టీ ఏర్పాటు చేసిన నాఅనుచరుల కోసం, నా పార్టీ మనుగడకు పార్టీ పటిష్ఠతకు కృషి చేసే ఉద్దేశ్యంతో నేను ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకో దలచాను.

"ఒక వేళ రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు వచ్చినా జనసంఘం భయపడక పోవచ్చు. ఒక ప్రముఖ రాజకీయ పార్టీగా ఉన్న ఎస్. ఎస్.పి.డి, కూడా ఆందోళన చెందక పోవచ్చు. గ్వాలియర్ మాజీ సంస్థానంలో రాజమాతకు మంచి పలుకుబడి ఉంది. కాని మా మూటేమిటి ? మాకు ఒక పార్టీ అనేది లేదు. ఈ కారణంగానే నేను ముఖ్యమంత్రిపదవిని విడిచిపెట్ట దలచాను. నేను మా అనుయాయులు గెలిచిన నియోజక వర్గాలలో ఒక పార్టీగా పటిష్ఠం చేసుకో దలచాను."

"కాంగ్రెసు నుంచి వైదొలగిన వారు తిరిగి ప్రవేశించవచ్చునని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఆహ్వానిస్తే మీరు, మీ అనుచరులు అందుకు అంగీకరిస్తారా ?" అని విలేఖరులు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి : కాంగ్రెసు పార్టీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

రాజమాత ప్రకటన

ఎస్. వి. డి. నాయకురాలు రాజమాత నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ,ముఖ్య మంత్రి శ్రీ జి. ఎస్. సింగ్ తన పదవి నుంచి వైదొలగాలన్న కృత నిశ్చయాన్ని విడనాడలేదని కాని వైదొలగే కార్యక్రమం కొంత కాలం వరకు వాయిదా వేయబడిందని చెప్పారు.

సంయుక్త దల్ సర్వసభ్య సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయడం సంభవమని ఆమె తెలిపారు.

ముఖ్యమంత్రి పదవిని రాజానరేశ్‌చంద్ర సింగ్‌కు ఇస్తానని శ్రీ జి. ఎస్. సింగ్ వాగ్దానం చేశారని ఆ వాగ్దానం తాము కూడా చేసినట్లే అవుతుందని రాజమాత పేర్కొన్నారు.

కృష్ణా జిల్లాలో తిమ్మారెడ్డి కార్యక్రమం

అక్టోబరు 2న వెంట్రప్రగడ, నూజెళ్ల, గుడ్లవల్లేరు పర్యటన

విజయవాడ సెప్టెంబరు 28 : అక్టోబరు 2వ తేదీ ఉదయం 8—30 గంటలకు కృష్ణా జిల్లా వెంట్రప్రగడ గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ పశుపోషణ శాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డి చలపాని రామయ్య స్మారక ప్రభుత్వ ప్రాంతీయ పశుగణాభివృద్ధి ఉపకేంద్ర భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టరు అండ్ మిల్కు కమిషనరు డా. పి. కృష్ణారావు పాల సేకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఉదయం 10—45 గంటలకు నూజెళ్ల గ్రామంలో సర్వదేవేని బ్రహ్మయ్య స్మారక పశుగణాభివృద్ధి ఉపకేంద్ర భవనానికి శ్రీ తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. 11.45 గంటలకు గుడ్లవల్లేరు గ్రామంలో పశుపుల మిశ్రమ దాణా ఫ్యాక్టరీకి శ్రీ తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి దాణా మిశ్రమమును విడుదల చేస్తారు.

ఈ నూరు ఉన్నత పశుగణ సభలకు కృష్ణా జిల్లా పశిషర్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

శ్రీ సంజీవ రెడ్డి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28: లోక్‌సభ సభాపతి శ్రీ నీలంసంజీవరెడ్డి విదేశ పర్యటన నుంచి మంగళవారంనాడు హైదరాబాద్ వచ్చారు. ఈ రోజు ఇల్లూరు వెళ్ళారు. అక్టోబరు 18న బయలుదేరి నాసూలో జరిగే కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘ సమావేశాలకు వెడతారు. ఆ పర్యటనలో కెనడా కూడా వెడతారు.

కాశ్మీర్ సహాయమంత్రి రాజీనామా ఆమోదావకాశం

శ్రీనగర్, సెప్టెంబరు 28 : కాశ్మీర్ రాష్ట్ర ఆటవీ పారిశ్రామిక శాఖ సహాయ మంత్రి శ్రీ గులాం రసూల్‌కార్ రాజీనామాను ఆమోదించవలసిందిగా రాష్ట్ర గవర్నర్‌కు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ సలహా యిచ్చినట్టు తెలుస్తున్నది.

రేపు అధికార ప్రకటన వెలువడవచ్చు.

'మహాత్మ' బిరుదం

బొంబాయి, సెప్టెంబరు 27 : అంతా మహాత్మాగాంధి అంటారు.అయితే యీ మహాత్మా బిరుదు ఆయనకు ఎవరు యిచ్చారు? ఎప్పుడు యిచ్చారు. పెద్దలకుకూడా యీ అంశంతెలియదు.

గాంధీ రాష్ట్రంలో 1915 జనవరి 27వ తేదీన జరిగిన బహిరంగ సభలో వైద్యరాజు జీవరాం కాలిదాస శాస్త్రి ఆ బిరుదును యిచ్చారు. పాట సభకు రాష్ట్ర దివాన్ శ్రీ ఆర్. వి. పట్వార్ అధ్యక్షత వహించారు.

పై అంశాలను బొంబాయి పారిశ్రామిక వేత్త శ్రీ మనుభాయ్ భీమాని తెలియ జేశారు.

విదేశాలలో తన ఉద్యమానికి తోడ్పడినందుకు మహారాజాకు కృతజ్ఞత తెలుపడానికి దక్షిణాఫ్రికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే గాంధిజీ గోండర్ రాష్ట్రానికి వెళ్లారని శ్రీ భీమాని అన్నారు.

ఆ సందర్భంలో ఏర్పాటు చేసిన స్వాగత సభలో రాష్ట్ర ప్రభుత్వ వైద్యరాజు శ్రీ శాస్త్రి గాంధిజీని మహాత్ముడుగా పేర్కొంటూ అనేక శ్లోకాలు చదివారు. ఆ మహాత్మా బిరుదం అలాగే నిలిచి పోయింది.

శీమతి గాంధి ఉరుగ్వే రాక

మాంటెవిడియో సెప్టెంబరు 28 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బ్రెజిల్ పర్యటన ముగించుకొని నిన్నటి నుంచి ఉరుగ్వేలో పర్యటించడానికి రాజధాని మాంటెవిడియో చేరారు.

ఇక్కడి కరాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉరుగ్వే పౌరశాఖ ఉన్నతాధికారులు భారతీయ రాయబారి (ప్రతినిధులు స్వాగతం చెప్పారు.

భారత ప్రధాని గౌరవార్థం మాంటెవిడియో కార్పొరేషన్ వారు పౌర సన్మానం జరిపారు.

— — ంః— —

భారత వాణిజ్యసుండలికి జాలయ్య అధ్యక్షుడుగా ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 28: స్థానిక భారతవాణిజ్యమండలి అధ్యక్షులుగా శ్రీ తెల్లాకుల జాలయ్య నిన్న తిరిగి ఎన్నికయ్యారు.

అధ్యక్ష పదవికి శ్రీ జాలయ్య, శ్రీదేమూరి సుబ్బారావు మధ్య తీవ్రమైన పోటీ జరిగింది. శ్రీ జాలయ్య 17 వోట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు యు. వి. రాజేంద్రప్రసాద్, జి. సాంబురంగారావు, మద్ది జగన్నాథప్రసాద్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా శ్రీయుతులు తల్లం వెంకటబాపారావు, పచ్చిపులుసు రామలింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పరో 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ గుత్తస్వామ్యంపై అదుపు

కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : మేలిరకం పొగాకు వ్యాపారంలో గుత్త హక్కు కారణంగా ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఆ రకం పొగాకు విదేశాలకు ఎగుమతి గాకుండా ప్రతిబంధకంగా తయారైనందుకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆందోళన చెందుతోంది. ఈ మేలిరకం పొగాకు విదేశాలకు ఎగుమతి కానందున విదేశీ ద్రవ్యార్జనలో నష్టం రావడమే గాక, తక్కువ రకం పొగాకు ధరలు పడిపోవడం కూడా సంభవిస్తోంది. ఈ తక్కువ రకం పొగాకు నల్లబడ్డాయి. ఎగుమతుల ప్రోత్సాహకరంగా లేవు.

వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలలో ఆంధ్ర పత్రిక ప్రతినిధి విచారించగా ఐ. ఎల్. టి. డి. కంపెనీ మేలిరకం పొగాకువిషయంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో ఎలా గుత్తాధికారాన్ని చలాయిస్తున్నదీ తెలియవచ్చింది. ఐ. ఎల్. టి. డి. సంస్థలన్నీ మొత్తం మేలిరకం పొగాకునంతా గుత్తకు తీసుకుంటూ, తమ చిత్తం వచ్చిన ధరలు నిర్ణయించ గల స్థితిలో ఉన్నాయి. తక్కువరకం పొగాకు కొనుగోళ్ల నిరాకరిస్తుండటంతో పొగాకు రైతులు కేవలం ఐ.ఎల్.టి.డి. దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బ్రతుకవలసి వస్తున్నది. ఈ అవాంఛనీయమైన గుత్త స్వామ్యాన్ని తుదముట్టించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖ కృతనిశ్చయంతో ఉన్నది.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ తాము కొని మేలి రకం పొగాకు మొత్తాన్ని ఈ దేశంలోనే సిగరెట్ల తయారీకి వినియోగించకుండా, అందు లో కొంత విదేశాల ఎగుమతికి కేటాయించి ఉంచాలని త్వరలోనే కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఆదేశించనున్నట్లు రూఢిగా తెలుస్తోంది. ఇలా చేయడం వల్ల, విదేశీ ద్రవ్యార్జనకు వీలు కలగడమే గాక, తక్కువ రకం పొగాకుకు కూడా మంచి ధరలు లభించగలవని ప్రభుత్వం భావిస్తున్నది. ఇరుకు గనుక ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఒప్పుకోకపోయినట్లయితే, మేలిరకం పొగాకు కొనుగోలు విషయంలో ఐ. ఎల్. టి. డి. గుత్త స్వామ్యాన్ని ప్రభుత్వం నిషేధించగలదని తెలుస్తున్నది. నిరుడు కాలమాన పరిస్థితులు బాగుండటం చేత 35 కోట్ల రూపాయల విలువ గల మేలి రకం పొగాకును ఇతర దేశాలకు ఎగుమతి చేయడం జరిగింది. ఈ ఏడు వర్షాలు సరిగా లేని కారణంగా పొగాకు ఎగుమతి దెబ్బతినవచ్చు. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం విదేశాలకు కొన్ని ప్రతినిధి వర్గాలను పంపాలని, ఇంకా కొన్ని ప్రోత్సాహకరమైన పనుపాయాలు కల్పించాలని ఆలోచిస్తున్నది.

న్యూ యార్కు కు ప్రయాణం

లండన్, సెప్టెంబరు 28: ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయి నిన్నటికన్నముందు విమానంలో న్యూయార్క్ బయలుదేరి వెళ్ళారు. అక్కడ నుంచి ఆయన వాషింగ్టన్‌వెళ్ళి సోమవారంనాడు జరిగే ప్రపంచ బ్యాంకు గవర్నర్ల సమావేశంలో పాల్గొంటారు.

కాంగ్రెసుకు విరాళాల సేకరణ

పి. సి. సి లకు విపరాలు తెలియజేయాలని ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: కాంగ్రెసు వాదులు ప్రత్యేకించి మంత్రులు ప్రజలవద్ద వసూలుచేసే విరాళాలు సంబంధించిన వివరాలుగల నివేదికలను ఎట్టి జాగు లేకుండా పి. సి.సి.కి ఎ. ఐ. సి.సి.కి పంపాలని అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆదేశించింది.

ఈ ఆదేశాలను కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ పంపారు. విరాళాల సమూళ సమస్యపై ఈ నెల 12వ తేదీన కాంగ్రెసు కార్యవర్గం సమావేశమైనప్పుడు చర్చించినదని శ్రీ సాదిక్‌అలీ తెలిపారు.

ఎ. ఐ. సి.సి.కి పి.సి.సి.లకు వాటి ప్రేరక సంఘాలకు విరాళాలు వసూలుచేసే సమస్య కొంతకాలంగా పార్టీ దృష్టికి రీసుకురాబడుతున్నదని కాంగ్రెసుకు సభ్యం నుంచే ప్రధానంగా విరాళాలు అందుతున్నవని కాని ఇవి తగినంతగా లేనందున పార్టీ ధైనందిన కార్యకలాపాలకుగాను ఇతర మార్గాల ద్వారా కూడా విరాళాలు సేకరించ వలసి వస్తున్నదని ఆయన తెలిపారు.

ఫైర్లు, ట్యూబులు

హైదరాబాద్, సెప్టెంబరు 28: స్కూటర్లకు, రిక్షాలకు, ఆటోరిక్షాలకు ఉపయోగించే ఫైర్లను, ట్యూబులను అత్యవసర వస్తువులచట్టం క్రింద అవశ్యవసర వస్తువులుగా ప్రకటించారు.

భారత్‌కు ఆర్థిక సహాయంపై హామీ అమలులో జాప్యం

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థపై మొరార్జీ విమర్శ : ధరల నియంత్రణకు చర్యలు గైకొనాలని ప్రపంచ బ్యాంకుకు విజ్ఞప్తి

లండన్, సెప్టెంబరు 28

పథకాలు చేశాక అభివృద్ధి ప్రణాళికలను తారుమారుచేస్తున్న, ధరల అస్థిరత, ఆర్థిక వనరులలోటు ప్రధాన సమస్యలుగా వున్నవని, ఏటేటి ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ పరిష్కరించాలని భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ విజ్ఞప్తి చేశారు.

మొన్న ఇక్కడ జరిగిన కామన్వెల్త్ దేశాల ఆర్థిక సంప్రతుల సమావేశంలో శ్రీ మొరార్జీ ప్రసంగిస్తూ, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలు రెండూ పైన పేర్కొన్న సమస్యలకు పరిష్కారం కనుగొనే సమయం వచ్చిందని, ఆ విధంగా పరిష్కారాలు కనుగొన్నప్పుడు మళ్లీ వాటిలో నుంచి కొన్ని సమస్యలు తలెత్తకుండా ఉండేటట్లు చూడాలని కోరారు.

వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల సమావేశం జరుగనున్నదని తాను పైన పేర్కొన్న అంశాలను ఆ సమావేశంలో ప్రస్తావించ దలచానని ఇందుకు కామన్వెల్త్ దేశాల ఆర్థిక మంత్రులు తనను బలపరచవలసిందిగా శ్రీ మొరార్జీ విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (ఐ. డి. ఎ) ఆర్థిక సహాయం విషయంలో భారత్‌కు చేసిన హామీలన్నీ ఆయన ప్రస్తావించి, ఈ సమయంలో భారత్‌కు ఇవి చక్కని పెద్దసమస్యగా పరిణమించినదని, ఐ. డి. ఎ. హామీఇచ్చి ఇప్పటికి 15 మాసాలు గడిచి పోయిందని, మరి కొన్ని మాసాల వరకు హామీ ప్రకారం ఆర్థిక సహాయం లభించే లక్షణాలు కనిపించడంలేదని ఆయన అన్నారు.

భారత్ సహాయక దేశాల సంస్థలో భాగంగా ఐ. డి. ఏ. హామీ యిచ్చిందని, అది ఇంత వరకు నెరవేరి లేదని చెప్పారు.

ఐ. డి. ఎ. వాగ్దానం ప్రకారం భారత్‌కు వెంటనే ఆర్థిక సహాయం చేయడం అవసరమని భారత్‌కు డబ్బు అత్యవసరంగా ఉన్నదని శ్రీ మొరార్జీ తెలిపారు.

అమెరికా పుడ: పరిశీలన కోసం వేచి ఉండక నక్కర లేకుండానే ఐ. డి. ఎ. హామీ ఇచ్చిన ప్రకారం అమెరికా మినహా హామీ ఇచ్చిన ఇతర దేశాల డబ్బు (ఐ. డి. ఎ. లో ఉన్నటువంటి ప్రపంచ బ్యాంకు వనరులు భారత్‌కు సహాయం చేయడానికి చాలునని ఆయన వివరించారు.

అమెరికా నిర్ణయం కోసం వేచి వుండటం వల్ల విలువైన కాలం వృథా కావడమే గాక అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బ తిన గలవని కూడా చెప్పారు.

అభివృద్ధి చెందిన దేశాలు అందజేస్తున్న ప్రాజెక్టేతర సహాయాన్ని బదులు దేశాలకు అంద జేయనటువంటి ప్రపంచ బ్యాంకు వైఖరి పరిణామంగానే చిక్కులు ఏర్పడుతున్నవని, ప్రాజెక్టేతర సహాయం వర్తమానదేశాల ఎగుమతులకు తోడ్పడగలదని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

— —ంః— —

ఖాదీపై రిబేటు

గాంధీ జయంతి సందర్భంగా

బొంబాయి, సెప్టెంబరు 28: గాంధి జయంతి సందర్భంగా అక్టోబరు 2 నుంచి 30 రోజుల వరకు ఖాదీ అమ్మకాలపై రూపాయకు ఇరవైపైసలు ప్రత్యేక రిబేటు ఇవ్వనున్నట్లు, ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ ప్రకటించింది. ఖాదీనూలు వస్త్రాలపైన, పట్టు వస్త్రాలపైన రెడిమేడ్ బట్టలపైనా కూడా రిబేటు యిస్తారు.

నవంబరులో రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

బ్యాంకింగ్ సంక్షోభ పల్లుకు సిద్ధపడుతుంది

బొంబాయి, సెప్టెంబరు 28: అఖిల భారత రిజర్వుబ్యాంకు ఉద్యోగుల సంఘానికు సంబంధించిన సమాచారం ప్రకారం రిజర్వు బ్యాంకు ఉద్యోగులు నవంబరులో నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించారు. సమ్మె ప్రారంభం మరియు వ్యవధి లేదని అన్నారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించగలదని యీ సంస్థ ప్రధాన సమస్యలు వ్యవసాయ బ్యాంకు ఉద్యోగుల ప్రాథమిక గ్రేడ్‌లు పెంచడం, కొన్నిటిని పరిష్కరించడం చేయ డానికి అంగీకరించిన సెట్టిన బ్యాంకింగ్ చట్టం సవరణ బిల్లులోని 36 ఎ (డి), 51—ఎ (ఎ) క్లాజులు సరసనగా యీ సమ్మె చేయాలని నిశ్చయించారు. ఈ బిల్లును యిప్పటి వాగ్దానాలు పరిశీలిక సంఘం పరిశీలిస్తోంది.

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘానికు సంబంధించిన సమాచారం ప్రకారం రిజర్వు బ్యాంకు ఉద్యోగులు నవంబరులో నిరవధిక సమ్మె చేయాలని ఆలోచిస్తున్నారు. ఈ సమ్మె ప్రారంభం మరియు వ్యవధి లేదని అన్నారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించగలదని యీ సంస్థ ప్రధాన సమస్యలు వ్యవసాయ బ్యాంకు ఉద్యోగుల ప్రాథమిక గ్రేడ్‌లు పెంచడం, కొన్నిటిని పరిష్కరించడం చేయ డానికి అంగీకరించిన సెట్టిన బ్యాంకింగ్ చట్టం సవరణ బిల్లులోని 36 ఎ (డి), 51—ఎ (ఎ) క్లాజులు సరసనగా యీ సమ్మె చేయాలని నిశ్చయించారు. ఈ బిల్లును యిప్పటి వాగ్దానాలు పరిశీలిక సంఘం పరిశీలిస్తోంది.

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘానికు సంబంధించిన సమాచారం ప్రకారం ఉద్యోగులు ఏకపక్షంగా యిచ్చిన అర్థానికి వ్యతిరేకంగా కూడా ఉద్యోగులు ఆందోళన చేయగలరని సంఘ ప్రతినిధి చెప్పారు.

కేంద్ర ఉద్యోగులకు కార్యవర్గంపూర్తి మద్దతును యిస్తూ ఉద్యోగులపై పన్నిన ఉత్తర్వులను, ఉద్యోగాల తొలగింపు ఉత్తర్వులను అప్పీలుపై ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

(యు ఎన్ ఐ)

శ్రీ పెండేకంటికి అమెరికా ఆహ్వానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 తమదేశాన్ని సందర్శించి నవంబర్‌లో జరుగనున్న అధ్యక్షుని ఎన్నికలు ఎలా నిర్వహించబడేది చూడవలసిందిగా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ఎస్టిమేట్ల సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యను అమెరికా ప్రభుత్వం ఆహ్వానించింది. శ్రీ వెంకట సుబ్బయ్య అమెరికాలో 45 రోజులపాటు ఉంటారు. రెక్కర్లు ఇవ్వడం సహా, లక్కడ కొన్ని కార్యక్రమాలను ఆయన నిర్వహిస్తారు తిరుగు ప్రయాణంలో శ్రీ వెంకటసుబ్బయ్య ఈజిప్టు, ఫ్రాన్స్, ఎథెన్సు జర్మనీ, బ్రిటన్ మొదలైన దేశాలు సందర్శిస్తారు. టోకియోలో కొద్ది రోజులు గడిపి అక్కడి నుంచి భారత దేశం వస్తారు. అక్టోబర్ 3వ వారంలో ఆయన అమెరికా బయలుదేరుతారు.

భారత్, రష్యాల ఆర్థిక సంబంధాల అభివృద్ధి

కొసిగిన్ అవగాహన చేసికొన్నట్లు

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుని వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 27: భారత రష్యాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత అభివృద్ధి చెందాలన్న భారతదేశ వైఖరిని సోవియట్ ప్రధాని శ్రీ కొసిగిన్ అవగాహనచేసుకొన్నారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ కొసిగిన్‌తో జరిపిన చర్చల అనంతరం శ్రీ గాడ్గిల్ భారతీయ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ యిలా చెప్పారు.

"భారతదేశ పారిశ్రామిక రంగంలో రష్యా సహాయం అవసరాలను గురించి భారత సోవియట్ వాణిజ్యాభివృద్ధి అవకాశాలను గురించి మేము వివరించాం. మా పరిస్థితి చూసి సంతృప్తి శ్రీ కొసిగిన్ అంగీకారం తెలిపారు. ఇది మాకెంతో సంతోషకారణమైంది. సోవియట్ ప్రధానిచెప్పిన దానిని బట్టిచూస్తే, ఆయన మన విషయాలను అత్యంత సానుభూతితో చూడగలరనిస్పష్టం అవుతోంది.

ప్రణాళికా సంఘ ప్రతినిధి వర్గానికి డాక్టర్ గాడ్గిల్ అధ్యక్షత వహించారు. శ్రీ కొసిగిన్‌తో శ్రీ గాడ్గిల్ జరిపిన చర్చలలో శ్రీ ఆర్. వెంకట్రామన్, మాస్కోలోని భారత రాయబార శ్రీ కేవల్‌సింగ్, ప్రతినిధివర్గంలోని యితర సభ్యులుకూడా పాల్గొన్నారు.

సోవియట్ ప్రణాళికా అధికారులతోను నిపుణులతోను జరిపిన చర్చలు తమకు సంతృప్తి కలిగించాయనీ కూడా శ్రీ గాడ్గిల్ చెప్పారు. ఈ ఉభయ దేశాల మధ్య జరిగే వ్యాపారవస్తువుల జాబితాలో భారతదేశం మరికొన్నిటిని చేర్చిందనీ, వీటిలో ఎరువులు పోడలు అమ్మకాన్ని రష్యా పరిశీలించాలనీ కూడా ఉన్నదనీ ఆయన తెలిపారు. ఒక పెట్రోలియం రసాయని

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం. దక్షిణాయణ శరదృతువు. 1968సం. సెప్టెంబరు 29 : ఆదివారం
అది : ఉదయం కా. 9.36 మూల : ప. 11.41, తెల్లవారు 10.11 ముందర 11.41 పరిఘ. రా. 8.49 వెనుక 10.20 వరకు.

1968సం. సెప్టెంబరు 30 సోమవారం
సూర్య : ఉదయం 7.49, భానుడు ప. 10.30 వర్జ్యం : సా. 6.13 నుండి 7.46 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకుగుదా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్.
మహాభారతము.

శ్రీ కీలకనామ సం. అశ్వయుజ శు. అష్టమి
ఆదివారం

థాంట్ నివేదిక

----:o:----

ఐక్యరాజ్యసమితికి ప్రపంచ పరిస్థితులనుగురించి కార్యదర్శి శ్రీ థాంట్ సమర్పించిన నివేదిక ఆశావహంగా లేకపోవడం గమనించవలసి ఉంది. ప్రపంచంలో ఒక క్లిష్ట స్థితి తర్వాత ఒక క్లిష్ట స్థితి ఏర్పడుతోంది. వియత్నాం సమస్య అట్లా కొనసాగుతూ ఉండగానే, మధ్యప్రాచ్య సమస్య, ఆ తర్వాత చెకోస్లొవాకియా సమస్య వచ్చి పడ్డాయి. వీనిలో కొన్ని సమస్యలనుగురించి సమితి ఏమీ చెయ్యలేని స్థితిలో ఉంది. ఈ నిస్సహాయ స్థితిని శ్రీ థాంట్ కొంత వరకు తమనివేదికలో వివరించి ఉన్నారు. ఈ వివరణ సందర్భంలో ఆయన ప్రపంచంలో చెల్లుబడి అవుతున్న ప్రాబల్యమండలాల పద్ధతిని విమర్శించారు. కాని ఇప్పుడు విమర్శించటవలన ఈ పని జరగదు. ఉన్న పరిస్థితి అది. ఆ పరిస్థితి యథార్థ స్వరూపాన్ని ఇటీవల ప్రధాని అధ్యక్షుడు జనరల్ డీగాల్ వివరించి ఉన్నారు. కాబట్టి, ఇప్పుడు ఈ పరిస్థితిని ఉన్నదానిని ఉన్నట్లు తీసుకొని, ఆ పరిస్థితులలో సమితి సమర్థవంతంగా పనిచేయగల పద్ధతి ఏమో ఆలోచించవలసి ఉంది.

ఈ దృష్టితోనే ఆయన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని అగ్రరాజ్య చతుష్టయ అధినాయక సమావేశాన్ని సూచించారు. రష్యా, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశాల విదేశాంగ మంత్రులు సమావేశమై చర్చ జరిపి, అగ్రరాజ్య చతుష్టయ సమావేశానికి దారి ఏర్పరచేట్లు చూడాలన్నది శ్రీ థాంట్ ఆ సూచనలోని సారాంశం అయి ఉంది.

అయితే ఆ సూచనలో ఒక దోషం ఉంది. ఇప్పుడు శ్రీ థాంట్ సమితి ధర్మ ప్రణాళిక చేత అగ్రరాజ్యాలుగా గుర్తించబడిన రాజ్యాలలో ఒక రాజ్యాన్ని వదిలిపెట్టారు. ఇప్పుడు ఆ ఐదవ అగ్ర రాజ్యస్థానంలో ఏ రాజ్యం ఉన్నదన్నది సమస్యకాదు. కాని ఆ చేసిన సూచనలో అటువంటి తగాదాకు ఆస్కారం ఉంది. అంగా ఈ అగ్ర రాజ్యాలలో కొన్ని రాజ్యాలు ఆ సూచనను తిరస్కరించడానికి కారణం అ సూచనలోనే ఈ విధంగా ఇమిడి ఉండిపోయింది.

ఇట్లా గాక అగ్రతర రాజ్యద్వయ సమావేశం జరగాలని శ్రీ థాంట్ సూచించి ఉన్నట్లయితే అందులో ఇప్పటికి, తక్కిన ఐదు రాజ్యాలు ఆమోదించి తీరవలసి ఉండేది. అట్లా చెయ్యకపోతే, ఈ ఐదుగురు నాలుగు అగ్ర రాజ్యాలను తమ సూచనలో కలపడంతో, ఆ సూచన వ్యవహారపరంగా, ఆ సూచన వ్యవహారపరంగా కొనసాగదు కానిదై పోయింది.

చెకోస్లొవాకియా ఉదంతాన్ని, చొరవతీసికొని రిపబ్లిక్ ఉదంతాన్ని తీసి ఆయన చేసిన వ్యాఖ్యలను సబ్జెక్టులకు సంబంధించినవి అనటానికి వీలు లేదు. ఆయన వ్యాఖ్యానం సమస్యకు సానుకూలతకు అనుగుణమైన మాత్రం కనిపించదు. వియత్నాం సమస్య విషయంలో ఆయన వ్యాఖ్యానం గూడా ఈ కోవలోనికి వస్తుంది. ఉత్తర వియత్నాంపై విమానాల దాడులను ఆపివేయడం అనేది తేలికే. కాని ఆపితే ఉత్తర వియత్నాం శాంతి సాధనకు కలిసి వస్తుందా అన్న విషయంలో హామీ ఏమన్నా ఉన్నదా? ఈ వ్యవహారంలో అమెరికా కాకరుతున్నది ఒక్కటే. ఉత్తర వియత్నాం కూడా ఈ వ్యవహారంలో సానుకూలంగా వ్యవహరించాలి అంటున్నది. అందుకోసం సమితి కార్యదర్శి ఏమైనా కృషి చేశారా? అమెరికా కొన్నిసార్లు ఉత్తర వియత్నాంపై విమానాల దాడులను తాత్కాలికంగా నిలుపుచేసింది. అది జరిగినప్పుడల్లా ఉత్తర వియత్నాం తన బలాలను సమీకరించుకొని, కొత్తపుంతలకు దిగింది తప్ప, శాంతి సాధనకు ఉపయోగపడ్డం ప్రయత్నించింది లేదు. ఇప్పుడు పరిస్థితి ఇది. ఈ పరిస్థితి వారిని వీరిని విమర్శిస్తున్నట్లు వ్యాఖ్యానాలు వెలయించడంతో పరిష్కారం కాదు. కార్యకారులు కాగల మార్గాలను గురించి ఆలోచించాలి. అది సమితి కార్యదర్శి నివేదికలో కనిపించలేదు.

అగ్ర రాజ్యాల పెత్తనాలలో అల్పరాజ్యాల గణనకు రాని స్థితి ఒకటి ఏర్పడింది. ఇప్పుడు సమితి నిస్సహాయం అయిపోతున్నది. ఇదే ఇప్పుడు సమితి నేను, ప్రపంచాన్నేను ఎదుర్కొంటున్న సమస్య. ఈ సమస్యను సమితి ఎదుర్కొనదలచుకొన్నదా? అంతేగాక ఒకానొక రాజ్యంపై చెయ్యిచేసుకొనడానికి సంతోషంతో నిమిత్తం లేకుండా వ్యవహరించగల హక్కులను సమితి ధర్మ ప్రణాళికే తమకు ఇస్తున్నట్లు ఒకానొక రాజ్యం మాట్లాడటం కూడా జరుగుతున్నది. అంగా ప్రచ్ఛన్న యుద్ధం ఇప్పుడు కొత్తదారిని పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు సమితి ఆలోచించే పరుగుడు ఏమిటి? ఇటువంటి విషయాలను కొన్నింటిని సమితి కార్యదర్శి వివరించినా, వానిని గురించిన విస్పష్టమైన అవగాహనమునకు ఆయన విశదమైన, కార్యకారులైన సిద్ధాంతులను సూచించగలిగారనిమాత్రం చెప్పలేము.

వ్యవసాయ పథకాలకు 68.16 కోట్లు

1967-68 లో వ్యవసాయ ఆర్థిక సహాయసంస్థ మంజూరు

బొంబాయి, సెప్టెంబర్ 28 : వ్యవసాయ ఆర్థిక సహాయసంస్థ 1967-68లో 68.16 కోట్ల రూపాయల మేరకు 89 కొత్త వ్యవసాయాభివృద్ధి పథకాలను మంజూరు చేసింది.

గత ఏడాది వ్యవసాయరంగంలో తీవ్ర పురోగతిని, భవిష్యత్తుపట్ల ఆశాజనకమైన వైఖరిని ఈ కేటాయింపు సూచిస్తోంది. 1966-67లో 9.50 కోట్ల రూపాయలను మాత్రమే సంస్థ మంజూరుచేసింది. 1968 జూన్ తర్వాత 11.28 కోట్ల రూపాయలు పోగు గల సుమారు 23 పథకాలను సంస్థ మంజూరు చేసింది.

దరుగ్వే కొత్త మంత్రిమండలిలో ప్రధాని ఉద్వాసన

(1 వ పేజీ తరువాయి

ఏర్పాట్లు అంతంత మాత్రంగా జరగడంవల్ల ఎంతో ప్రాధాన్యం గలదని భావించబడిన ప్రధాని ప్రసంగం ప్రభావం తగ్గిపోయింది.

భారత రాయబార కార్యాలయంవారు ఒక జూనియర్ అధికారిని అనువాదానికి నియమించారు. అతడు ఉరుగ్వే ఉపాధ్యక్షుని ప్రసంగాన్ని సరిగ్గా అనువదించలేక పోయాడు. ఆ విషయంనే ప్రధాని గాంధి మాట్లాడి నప్పుడు ఏదానికి ఏదానికి అనువదించడం లేదా రెండు సూచనలు ఏదాటకు ఒకేసారి అనువాదం చేయడం జరిగింది. దీనితో శ్రోతకులకు ప్రధాని ప్రసంగం సరిగ్గా అర్థం చేసుకోడానికి వీలుకాలేదు.

బ్యూనోస్ ఎయిర్సులో స్వాగత సన్నాహాలు

బ్యూనోస్ ఎయిర్స్, సెప్టెంబర్, 28 : ఉరుగ్వేనుంచి రేపు భక్కడకు వస్తున్న భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి స్వాగత మివ్వడానికి ఇక్కడ తుది ఏర్పాట్లు జరుగుతున్నాయి.

నార్వే రాజు హోట్, ఇరాన్ రాజు, మొదలైన ప్రముఖులు ఉపయోగించిన ప్లాజా హొటల్‌లోని గదిని భారత ప్రధాని కోసం సంసిద్ధం చేస్తున్నారు. అర్జెంటీనా విదేశాంగ మంత్రి కానోర్ కోస్టా సెండెజ శ్రీమతి గాంధికి స్వాగతం ఇస్తారు.

భారత ప్రధానికి ఘనస్వాగతం

మాంటెవిడియో వివిధాశ్రమం బాల్కనీలో నిలబడిన అసంఖ్యాకమైన జన సందోహం, భారతీయ, ఉరుగ్వే పతాకాలతో బాలబాలికల హర్షధ్వనులతో భారత ప్రధానికి నిన్న స్వాగత మివ్వాలని, శ్రీమతి గాంధి గౌరవ స్థానిక ఎండబాన్ని స్వీకరించి కారులో విక్టోరియా ప్లాజా హొటల్‌కు వెళ్ళారు. దారిపొడవునా వందలాది జనం హర్షధ్వనాలు చేశారు.

సిటీ హాలులోకూడా శ్రీమతి గాంధిని చూడడానికి జనం క్రిక్కిరిసిపోయారు.

సిటీ హాలులో సిటీ మేయర్ జెనరల్ రాల్ఫ్ బాల్టోస్ హైదరాబాద్ భారత ప్రధానికి స్వాగతం పలికి భారతప్రజలు ఉరుగ్వే ప్రజలకు గల అభిమానాన్ని వ్యక్తం చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ భారతదేశం శాంతిని వాంఛించడానికి కారణం అది మంచి విషయమని కాకుండా, భారతదేశం అభివృద్ధి శాంతి అత్యావశ్యకమైనదనేనని అన్నారు. ఉరుగ్వే ప్రజలు 150 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్య పోరాటం జరిపి స్వాతంత్ర్యాన్ని సాధించారని, తాముకూడా స్వాతంత్ర్యంకోసం, ఇలాంటి పోరాటాన్ని జరపవలసివచ్చిందని ఆమె అన్నారు.

ఇజ్రేల్ ఆక్రమిత ప్రాంతాలకు దూత

అరబ్‌ల స్థితిపై దర్యాప్తుకు సంపాలని ఉథాంట్‌కు భద్రతామండలి ఆదేశం

సమితి కార్యాలయం, సెప్టెంబర్ 28:

ఇజ్రేల్ ఆక్రమణలోవున్న ప్రాంతాలలోని అరబ్ పౌరుల పరిస్థితిపై దర్యాప్తు జరిపేందుకు ఒక ప్రతినిధిని పంపవలసిందని, భద్రతామండలి నిన్నరాత్రి సమితి ప్రధాన కార్యదర్శిని ఉథాంట్‌ను ఆదేశించింది.

ప్రతినిధిని పంపడానికి సంబంధించిన తీర్మానాన్ని సుండాని ఆమోదించడానికి ముందే ఇజ్రేల్ రాయబారి శ్రీ యూగన్ హెరూవా మాట్లాడుతూ, అరబ్ దేశాలలోని యూదుల పరిస్థితినికూడా ఆ ప్రతినిధి దర్యాప్తు చేయాలని పట్టుబట్టారు.

ప్రత్యేక ప్రతినిధితో సహకరించవలసిందని, ఆయన కృషికి సదుపాయాలు కలిగించవలసిందని తీర్మానం ఇజ్రేల్‌ను కోరింది. తీర్మానానికి అనుకూలంగా 12 వోట్లు రాగా, ప్రతికూలంగా ఎవరూ వోటు చేయలేదు. అమెరికా, కెనడా, డెన్మార్క్ వోటింగులో పాల్గొనలేదు. పాకిస్తాన్, సెనిగాల్ తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

1967 జూన్‌లో జరిగిన యుద్ధంలో ఇజ్రేల్ ఆక్రమించుకున్న అరబ్ భూభాగాల ప్రజల సంక్షేమం, భద్రత పట్ల, ఈ తీర్మానంలో సుండాని ఆందోళన వెలిబుచ్చింది.

వోటింగ్‌కు ముందు కుస్తీన హిమాలతో వాగ్వాదం జరిగింది. సమితి దూత కృషి ఇజ్రేల్‌కు మాత్రమే పరిత్రంచలేదని అరబ్ ప్రభుత్వం "ఏకపక్ష" లభిస్తుందాన్ని తాము ఆమోదించజాలమని ఇజ్రేల్ రాయబారి శ్రీ హెరూవా అన్నారు.

సమితి దర్యాప్తువల్ల ఇజ్రేల్‌కు ఎలాంటి అభ్యంతరము లేదని ఆయన చెప్పారు. అయితే, 1967 జూన్‌నుంచి తమ ప్రాంతాలోని యూదులపట్ల అరబ్ ప్రభుత్వాలు ఇలాంటి వైఖరినే అవలంబించడానికి సిద్ధంగా ఉన్నట్లు విడాదికి తాము వేచి ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

ఈజిప్టు, సిరియా ప్రతినిధులు, సోవియెట్ యూనియన్ మద్దతుతో మాట్లాడుతూ ఇజ్రేల్ అణచివేత విధానాలు అనుసరిస్తున్నదని, ఘాతుక కృత్యాలు సాగిస్తున్నదని ఆరోపించారు.

1967 జూన్ 19 తీర్మానం ప్రకారం 'మానవతా' దూతగా వెళ్లిన శ్రీ నిల్స్‌గస్సింగ్ దర్యాప్తు 'సంఘర్షణకు సంబంధించిన అన్ని సమస్యలకు పరిష్కారం జేయబడింది, ఆ అభిప్రాయాన్ని అన్ని అరబ్ దేశాలు వ్యతిరేకించినవని ఇజ్రేల్ పేర్కొన్నది.

సమితి దూత కృషి నెరవేరడానికి సహకార మివ్వబడుతుందని హామీ ఇస్తే, చాలా త్వరలో దూతను పంపే సిద్ధంగా ఉన్నారు.

ఇజ్రేల్ పై ఈజిప్టు విమర్శ

1967 జూన్ యుద్ధం అనంతరం తన ఆక్రమించుకున్న అరబ్ భూభాగాల స్వరూపాన్ని మార్చివేయడానికి ఇజ్రేల్ ప్రయత్నిస్తున్నదని, ఆక్రమిత ప్రాంతాలలోని పౌరులపట్ల ఇజ్రేల్ క్రూరత్వం అరబ్ ప్రపంచాన్నంతటిని కోపోద్రిక్తం చేస్తున్నదని ఈజిప్టు రాయబారి శ్రీ మహమ్మద్ ఎవద్ ఎల్‌కోనీ పేర్కొన్నారు.

---:o:---

పుష్కర అవసరాలకు 2.40 లక్షల ఖర్చు

ప్రజారోగ్య శాఖామంత్రి వివరణ

విజయవాడ, సెప్టెంబర్ 28 : కృష్ణా పుష్కర అవసరాలకు విజయవాడ కలెక్టరేట్‌లో వినియోగించటంకోసం ప్రజారోగ్యశాఖ 2 లక్షల 40 వేల రూపాయలు కేటాయించింది, అందులో ఇప్పటికే 1 లక్ష రూపాయలు విడుదల చేయబడింది, మిగతా 1 లక్ష 40 వేల రూపాయలు అవసరమైనప్పుడు విడుదల చేయటానికి సిద్ధంగా ఉంచని ప్రజారోగ్య, వైద్య శాఖ మంత్రి శ్రీ ఎం. ఇబ్రహీంఅలీ ఇక్కడ ప్రభుత్వ [illegible] ప్రతినిధులకు గిస్తూ [illegible] గారు.

[illegible] రూపాయలు ప్రభుత్వం చేయాలిచాల్సి వస్తుందని అంచనా వేయబడింది. అందులో ప్రజారోగ్యశాఖ 2 లక్షల 40 వేల రూపాయలు, మరో 2 లక్షల 40 వేల రూపాయల సాధారణ సరిపోలా శాఖవారు విడుదల చేయాల్సి ఉందని తెలుస్తోంది. అయితే సెప్టెంబరు నెల సమాప్తమయిపోతూ ఉన్నా ఇంతవరకు డబ్బు రిలీ విడుదల కాలేదని తెలుస్తోంది.

మంత్రి శ్రీ ఎం. ఇబ్రహీం అలి అన్సారీ ఈ రోజు ఉదయం ఇక్కడికి వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధవిభాగాలు, పుష్కరపర్యాట్లు తనిఖీ చేశారు. మంత్రితోపాటు ఆయన పి.ఎ. శ్రీ ఎం.ఎం. బేగ్, ఆంధ్రప్రదేశ్ ప్రజా సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ టాకూర్ హరి ప్రసాద్‌మాడ ఇక్కడికి విచ్చేశారు. శ్రీ షరీఫ్ హాస్పిటల్ వారికి స్వాగతం ఇచ్చి వారి గౌరవార్థం అల్పాహార విందు చేశారు.

---:o:---

జైపూర్ బస్సు ప్రమాదం

మృతుల సంఖ్య 10: పెరగుదల

జైపూర్, సెప్టెంబరు 28 [illegible] యిక్కడకు సుమారు 7 మైళ్ళ దూరంలో ఎంతభవించిన బస్సుప్రమాదంలో గాయపడిన మరొకవ్యక్తి నిన్న యిక్కడి ఆసుపత్రిలో మృతిచెందడంతో ఈ సంఘటనలో మృతిచెందినవారి సంఖ్య 10కి పెరిగింది.

ప్రమాదంలో మరణించిన బస్సుడ్రైవర్ కుటుంబానికి రాజస్థాన్ ప్రభుత్వ రోడ్డు రవాణాసంస్థ వెయ్యిరూపాయలు సహాయంగా మంజూరు చేసింది.

ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా చర్యలు ఉపసంహరించాలి

న్యూఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సభ విజ్ఞప్తి: ఉద్యోగులను బాధించే వెఠరిపట్ల ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : సెప్టెంబర్ 19 వ తేదీన జరిగిన లాంఛనప్రాయపు సమ్మె సందర్భంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులను ముప్పెన్నడూ ఎరుగనంతటి స్థాయిలో "అణచివేయడాన్ని, బాధించడాన్ని" నిన్న రాత్రి ఇక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశంలో గట్టిగా విమర్శించారు. కాంగ్రెస్, స్వతంత్ర పార్టీలు మాత్రం ఈ సభలో పాల్గొనలేదు.

సుమారు 25 వేలమంది సభికులు చేతులు పైకెత్తి, ప్రస్తుత పరిస్థితిపై కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పలూకి ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ, గట్టిగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, సౌద్. వి. కామత్, పి. రామమూర్తి, ఎస్. ఎం. బెనర్జీ, త్రిదిబ్ చౌధురి, బి. ఎన్. రాజన్స్, కె. ఎల్. గుప్తా, డాక్టర్ అబ్రాన్ మాలిక్, స్వాల్‌దాస్ గుప్తా, కొందరు కేంద్రప్రభుత్వోద్యోగుల నాయకులు ఈ సభలో ప్రసంగించారు.

పార్టీనాయకులు తమ ప్రసంగాలలో వ్యక్తం చేసిన కోర్కెలను ఈ తీర్మానంలో ప్రస్తావిస్తూ, సమ్మెపట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును విమర్శించారు.

వేలాదిమంది ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ, బర్తరఫ్‌చేస్తూ ఇంతవరకు చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, ఉద్యోగులపై పోలీసులు లాఠీచార్జీలు, కాల్పులు జరపడం నిలిపివేయడాన్ని ఈ సభ గర్హించింది.

అనంతర ప్రతిపాదికపై కమిటీ నేతనం, జీవనవ్యయానికి అనుగుణంగా వేతనం కావాలన్న కేంద్రప్రభుత్వోద్యోగుల కనీస కోర్కెలను కూడా ఈ సభ సమర్థించింది.

ఉద్యోగుల సహకారం అంతం కాదని, వారి కోర్కెలు కొనసాగేవరకు కొనసాగుతుందని శ్రీ డాంగే, ఇతర వక్తలు ప్రకటించారు.

విచిత్ర చౌర్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 : ఒక మోటారు కారును మరమ్మత్తు చేయడంలో సహాయపడగలనని చెప్పి, ఒక వ్యక్తి, కారు యజమాని చూస్తూ ఉండగానే, ఆ కారు తీసుకుని పారిపోయిన సంఘటన ఒకటి ఇక్కడ జరిగింది.

కానీ కొన్ని గంటలలోనే అతడు పట్టుబడి, అరెస్టయ్యాడు.

సైకిల్ అనే రామచంద్రం మెకానిక్‌నని చెప్పుకుని కారు మరమ్మతు చేయగలనని తెలిపి, రోడ్డుపై కారులోనుకునరాగానే, ఆకారు యజమాని, జవానుల కండ్లముందే కారు నడుపుకొని వెళ్లిపోయాడు.

పోలీసులకు ఫిర్యాదు చేయగా, అనేస్టెంటు పోలీసు కమీషనరు ఆధ్వర్యాన ఒక బృందం అన్ని వైపులకు వెళ్లి నిందితుని పట్టుకొని అరెస్టు చేశారు. అతడు విజయనగరం చెందిన వ్యక్తి అని తెలుసా ంది.

తేళులు

వ్యాపారులపై కనికరాశూన్య అధికారుల దాడుల తీరు

అర్థ్య,

రాష్ట్రంలో వ్యాపార సంస్థలైన, ముఖ్యంగా కెమిస్టు షాపులపై ప్రతి సారీ వివిధ శాఖ అధికారులు సాగిస్తున్న దాడులు ప్రచారానికి ఉద్దేశించబడినవేనా కనే ఇతర ప్రయోజనాలను సాధించి పెడుతున్నవి. ఈ దాడులలో లక్షలకొద్దీ రూపాయల నిలువ సరుకులను కనుగొన్నట్లు, పత్రికల ద్వారా, రేడియోలోనూ నిత్యం చెప్తున్న ప్రచార అభూత కల్పనలలో కూడుకుని సత్య దూరంగా ఉన్నవి. ఈ ప్రచారాలు వ్యాపారుల ప్రతిష్టకు నికిలి భంగకరంగా ఉన్నవి.

ఈ అధికారులు దాడులు చేసిన మిల్లులలో ఉన్న ధాన్యం, బియ్యం నిల్వల మొత్తములను స్వాధీనం చేసుకుని వాటి మీదనుకట్టి అదంతా దొంగ నిల్వలనటం నికిలి అన్యాయం. ఉదాహరణకు తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల ఒక మిల్లుపై దాడిచేశారు. మిల్లులో ఉన్న సరుకుకు, లెక్కలలో చూపిన సరుకుకు కేవలం తొమ్మిది క్వింటాల్స్ వ్యత్యాసం వచ్చిందట. దాంతో మిల్లులో ఉన్న నాలుగు వేల క్వింటాల్స్ పైచిలుకు ధాన్యం, బియ్యములను స్వాధీనం చేసుకొన్నారు. ఈ నిల్వలు చట్టసమ్మతంగా ప్రకటింపబడినట్లు అంగీకరించారు. అలాగే గుంటూరు జిల్లా రేపల్లెలో 6-9-68న ఒక మిల్లును తనిఖీ చేశారు. మిల్లులో 118 బస్తాల ధాన్యం తరుగు ఉన్నట్లు ఆరోపించారు. మిల్లులో ఉన్న రెండువేల అయిదు క్వింటాల్స్ ధాన్యమును కొన్నివందల క్వింటాల్స్ బియ్యమును సూకలతో సహా స్వాధీనం పరచుకున్నారు. ప్రతి మిల్లులోను ఒకరినో ఇద్దరినో భాగస్తులను అచటి కచ్చాటే అరెస్టు చేస్తున్నారు. ఇంకను అచేత ప్రదేశాలలో ఇలాగే చేస్తున్నారట. ఇదెలా సబబో అర్థం కాకున్నది.

పాలినా కొన్నివేల బస్తాలధాన్యమును ఖరీదు చేస్తూ బియ్యంగా మరపట్టి ప్రభుత్వమునకు డెలివరీ చేస్తున్న మిల్లులలో కొద్ది పాటి తేడాలు ఉండటం సహజం. ఉండి తీరుతవి కూడా. మేము కాదు ప్రధానమంత్రిగారే ఇతర ప్రయోజనాలను సాధించి చెప్పారు. ఈ దాడులలో లక్షలకొద్దీ రూపాయల నిలువ సరుకులను కనుగొన్నట్లు, పత్రికల ద్వారా, రేడియోలోనూ నిత్యం చెప్తున్న ప్రచార అభూత కల్పనలలో కూడుకుని సత్య దూరంగా ఉన్నవి. ఈ ప్రచారాలు వ్యాపారుల ప్రతిష్టకు నికిలి భంగకరంగా ఉన్నవి.

ఈ దాడులు, ఈ ప్రచార విధానములు వ్యాపారుల గౌరవ ప్రతిష్టలను మంట గలుపుతాయే కాదు, రాష్ట్రప్రభుత్వ సరిపోనా పాసుర్యాన్ని నెక్కిరిస్తున్నవి.

ప్రభుత్వం ఈ దాడులకు తక్షణమే స్వస్తి చెప్పించినట్లయితే సమస్త సమ్మతమైన విధానాల ద్వారా అక్రమ వ్యాపారులను వెలికితీయగలదని నమ్మకం కలుగుతుంది.

(తెనాలి) కె. రోశయ్య, (ఎం.ఎల్.సి.)

* * *

బకింగ్‌హాంపేట పోస్టాఫీసు

అర్థ్య,

ఇదివరలో విజయవాడ—1, హెడ్ పోస్టాఫీసుమీద ఎన్ని మిరుగులు పచ్చినా అట్టి పెట్టుకుంటూ హిందీలో పెద్ద పెద్ద ఎర్రటి అక్షరములతోను, అంధ్రాంగ్లములో కనీ కనిపించకుండా సన్నటి అక్షరములతోను చెక్కారు. ఇప్పుడు కొత్తగా కట్టుచున్న బకింగ్‌హాంపేట పోస్టాఫీసు పేరు కూడా ఎప్పుడో హిందీలో డాక్‌తార్ ఘర్ అని చెక్కేశారు. తెలుగులో అసలు రాయలేదు. రాసిన ప్రాధాన్యత ఇవ్వకుండా మూలో చిన్న చిన్న అక్షరాలతో రాస్తారు. విజయవాడలో హిందీవారు ఎంతమంది ఉంటారు. హిందీకి అంత ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరమేముంది? నేను కోరేదల్లా ఒక్కటే! కనీసం ఆంధ్రదేశంలోనయినా తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వమని.

(విజయవాడ)

ఉక్కు ఫ్యాక్టరీలు సిబ్బంది శిక్షణ

విదేశాలపై ఆధారపడే స్థితి తగ్గాలోనే అంతం: పరిశీలకబృందం వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : ఇకపై దేశంలో నెలకొల్పే ఉక్కుఫ్యాక్టరీలకు అవసరమైన సిబ్బంది శిక్షణ సదుపాయాల విషయంలో భారత్, కొద్దిస్థాయిలోతప్ప, విదేశాలపై ఆధారపడవలసిన అవసరం ఉండదు.

జాతీయ కార్మికసంఘం, ఇనుము ఉక్కు పరిశ్రమ పరిశీలనకు నియమించిన బృందం, పరిశ్రమ సమస్యలపై సమర్పించిన నివేదికలో పై విషయం వెల్లడైంది.

బొకారో ఉక్కుఫ్యాక్టరీ నిర్వహణకు ప్రభవసలలో కావలసిన సిబ్బంది శిక్షణ అవసరాలను తీర్చడానికి హిందూస్థాన్ స్టీల్ సంస్థ కర్మాగారాలలో అభివృద్ధి శిక్షణాసదుపాయాలు చాలునని పరిశీలక బృందం సంతృప్తి చెందింది.

హిందూస్థాన్ స్టీల్‌సంస్థ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రావు అధ్యక్షతనగల ఈ బృందంలో ఆయుదుగురు సభ్యులున్నారు.

బొకారో ఉక్కుసంస్థ నిపుణుల పర్యవేక్షణలో ఈచరకే ఒక శిక్షణశాఖ ఏర్పాటు చేసిందని, తనకు అవసరమైన సిబ్బంది శిక్షణకు క్రమేణా స్వంతవ్యవస్థను నిర్మించుకుంటున్నదని పరిశీలకబృందం తన నివేదికలో పేర్కొన్నది. ప్రత్యేకమైన పనులలో శిక్షణనిమిత్తం ఈ సంస్థ కొందరు ఇంజనీర్లను, టెక్నీషియన్లను రష్యా పంపుతుంది.

ప్రస్తుతం అమలులోవున్న శిక్షణా పథకాలలో కొన్ని లోపాలు వున్నవని, వాటిని సరింత తీవ్రతరం చేసేందుకు 'ఆచరణాత్మకశిక్షణ'కు అధికప్రాధాన్యం యివ్వాలని నివేదికపేర్కొన్నది.

ఉక్కుపరిశ్రమ అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ, నిరంతరాయ ప్రాతిపదికపై చాలా సంవత్సరాలవరకు దేశంలో ఉక్కుపరిశ్రమ పెరగవలసిన అవసరం వున్నదని పరిశీలకబృందం తెలిపింది.

ఉక్కుపరిశ్రమ అభివృద్ధికి చేసిన ఋణాల చెల్లింపునకు, భవిష్యదభివృద్ధికి, అంతరంగిక వనరుల ఉత్పాదనదృష్ట్యా పరిశ్రమ ప్రాముఖ్యాన్ని ఉగ్గడిస్తూ, పరిశ్రమ ఉత్పాదక శక్తిని పెంచాలని, ఉత్పత్తిఖర్చు తగ్గించాలని బృందం పేర్కొన్నది.

దేశంలోని ఉక్కుఫ్యాక్టరీలలో పనిచేసేవారి సంఖ్య, సంపన్న దేశాలలోని ఉక్కుఫ్యాక్టరీలలో పనిచేసేవారి సంఖ్యకన్నా ఎక్కువని, ఆటోమాటిక్ యంత్రాలలేమి, పాతఫ్యాక్టరీలలో మనుజశక్తిపై సమర్థమైన అదుపు లేకపోవడం, సముచితంగా శిక్షణపొందిన, నిపుణతగల సిబ్బంది లేకపోవడం దీనికి ప్రధాన కారణాలని బృందం వివరించింది.

విజయవాడలో లారీ, స్కూటర్ ఢీ

ఇద్దరికి గాయాలు; ఒకని పరిస్థితి విషమం

విజయవాడ, సెప్టెంబర్ 28 : నేటి మధ్యాహ్నం ఇక్కడ గాంధినగర సెంటర్‌లో ఏలూరు కాల్వ వంతెన దగ్గర రైల్వే స్టేషన్ వేపునుంచి వస్తున్న ఒక లారీ ఆసుపత్రి రోడ్డుమీద వస్తున్న ఒక స్కూటర్‌ను ఢీకొనడంతో స్కూటరుమీద ఉన్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది.

ప్రమాదం జరిగిన వెంటనే వారిని దారిన పోయేవారు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. లారీ డ్రయివరు లారీని ప్రమాదస్థలంనుంచి తీసుకొనిపోయి, వేరుచోట ఉంచి పారాయినాడు.

తుపాకి ధర్మం 21

ఎడ్ కార్వార్

రచన: శ్రీ హారీ బిషప్

డిల్లాన్:— అక్కడ, పశువులు కనిపిస్తున్నాయి. మేస్తున్నాయి. వాటిని మంద కట్టండి, పట్టణానికి వెళ్లదాం.

డిల్లాన్:—ఈ మాట మరిచిపోవద్దు. నేను ఒక్క మనిషినీ తుపాకి ఒక్కటీ అనుకోవద్దు. జాగ్రత్తగా మసలండి.
స్లిమ్:— ఓ.కే. మార్షల్!

స్లిం:— అప్పుడే అయిందనుకోబోకు మార్షల్! చాలాదూరం పోతుంది. ఎడ్‌కార్వార్‌కు ఈ సంగతి తెలిసే, అబ్బో! ఆయన చాలా దూరం మాట్లాడుతాడు.

డిల్లాన్:— మాట్లాడుతాడు. కాని, నాతో మాత్రం కాదు. మీతో. ఏం చెప్పాలో అలోచిస్తూ కూడా వుండండి.

దినఫలం

నూతన వ్యవహారాలకు సెప్టెంబరు 29 ఆదివారం తిథి మంచిదికాదు. మధ్యాహ్నం 11—41 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 30 సోమవారం రాత్రి 7—49 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం 10—30 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. ప్రయాణాలకు సెప్టెంబరు 29 ఆదివారం తిథి మంచిదికాదు. మధ్యాహ్నం 11—41వరకు నక్షత్రం మంచిది (సిద్ధయోగం మ

పంచదార కార్డులపై ప్రతివారం బందరులో బియ్యం సరయి

32 వార్డుల్లో చౌకదుకాణాలు ఏర్పాటు

బందరు, సెప్టెంబరు 28:

ఈ పట్టణంలోని ప్రజలకు బియ్యం సరఫరా ప్రస్తుతానికి పంచదార కోటా కార్డులపై కుటుంబానికి రోజుకు 5 కిలోల వరకున వారంరోజుల కోటా ఒకేసారి ఇచ్చేందుకు నిర్ణయించి, ఒక్కొక్క వార్డుకు ఒకటి వంతున 32 వార్డులలో 32 చౌక డిపోలకు అనుమతిండం జరిగింది. దసరాపండుగనుండి పనిచేస్తాయని రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎం. జె. శ్రీనివాసమూర్తి చెప్పారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు: డిపోలలో సరఫరా చేసే నాణ్యమైన బియ్యం, 1 కిలో 89 లేక 90 పైసల ధర నిర్ణయించామన్నారు పై డిపోలతోపాటు సిబ్బంది సహకార సంఘాలకు మరో 4 డిపోలుకూడా అనుమతించడం జరిగింది. అవసరమైతే వరికొన్ని డిపోలుకూడా ఏర్పాటు చేస్తామని, ధివి తాలూకా అవనిగడ్డలో 4, చల్లపల్లిలో 2 డిపోలు ప్రారంభించబోతున్నామని, పంచదార సరఫరాలో కొత్త విధానం ప్రస్తుతం ఉన్న పంచదార కోటా కార్డులు రద్దుచేసి కుటుంబ యజమాని ఆదాయాన్నిబట్టి పంచదార సరఫరా చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

---:o:---

కుష్ఠు వ్యాధి నివారణకు స్వచ్ఛంద సంస్థల కర్తవ్యం

మంత్రి శ్రీ అన్సారీ విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబర్ 28: కుష్ఠు వ్యాధి నివారణకు స్వచ్ఛంద సేవాసంస్థలు, సంఘసేవకులు పూనుకోవాలని స్వేచ్ఛగా ఉచితంగా మరింత ద్రవ్యం వెచ్చించగల పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ చెప్పారు.

బిషప్ కె. విజయరత్నం ప్రారంభించిన కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

కుష్ఠువ్యాధి పీడితులు వెన్వెంటనే కుటుంబ నియంత్రణను అనుసరించాలని వైద్యసేవల డ్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్. రాఘవేంద్రరావు కోరారు.

జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో సమస్త సదుపాయాలతోటి కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రం ప్రారంభించాలని సబ్‌కలెక్టర్ శ్రీ ఆర్. పిళ్ళాసారథి కోరారు.

---:o:---

సహకార ప్రణాళికపై అమలాపురం గోష్ఠి

అమలాపురం, సెప్టెంబర్ 28: చతుర్థ పంచవర్ష ప్రణాళికపై జనసంబంధశాఖ కేంద్ర ప్రచార డైరెక్టరేట్‌వారు సమావేశాలు ఏర్పాటు చేశారు.

శ్రీ జి. వి. సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు శ్రీ డి. రాధాకృష్ణారావు, అతిథులకు స్వాగతం చెప్పారు. మునిసిపల్ చైర్మన్ నల్లారెడ్డి నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆహారరంగంలో స్వయం సమృద్ధి ఎలా సాధించవచ్చునో జిల్లావ్యవసాయాధికారి శ్రీ టి. మల్లిఖార్జునరావు వివరించారు. పరపతి సౌకర్యాలవిషయం సహకార వ్యవసాయ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎం. వి. సుబ్బారావు వివరించారు.

రెండవరోజు సమావేశానికి అమలాపురం సమితి అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. నాయుడు అధ్యక్షత వహించారు.

వాణిజ్యం పరిశ్రమలు అన్న అంశంపై కళాశాల అధ్యాపకులు శ్రీ ఎ. పేరిశాస్త్రి ప్రసంగించారు.

కొత్తపేట బి. డి. ఒ. శ్రీ టి. వి. సుబ్బారావు, శ్రీ వి. సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు.

మూడవరోజు సమావేశానికి హైయ్యర్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కూచిమంచి సచ్చిదానందరావు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వెంకటరావు (కళాశాల అధ్యాపకుడు) శ్రీ ఎం. అయ్యపరాజు, లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ పి. ఎస్. రావులు ప్రసంగించారు.(స్వ.వి)

---:o:---

దొంగతనంచేసిన నేరానికి గుడివాడలో శిక్షలు

గుడివాడ, సెప్టెంబరు 28: గుడివాడలో "వాదరి బూట్‌షాపు"లో చెప్పులు దొంగతనం చేసిన నేరానికి విజయవాడకు చెందిన కొమిరి ఏడుకొండలు, నరసరావుపేటకు చెందిన దేరంగుల లక్ష్మయ్య అనువార్లకు స్థానిక అడిషనల్ జుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట శ్రీ బుడాన్ సాహెబ్ ఒక్కొక్కరికి ఆరునెలల కఠినశిక్ష విధించారు.

దండిగానపూడి గ్రామంలో రెండు నీళ్ళ బింజను పంపుసెట్లు అపహరించిన నేరానికి పింతెన గ్రామమునకు చెందిన బూషి అబ్రహాంకు ఆరునెలల కఠినశిక్ష ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు విధించారు.

బందరు పోలీసు డ్యూటీ సూపరింటెండెంటు శ్రీ బి. రామచంద్రారెడ్డి, పర్యవేక్షణలో గుడివాడ టవున్ పోలీసు స్టేషన్ సర్కిల్ యస్.ఐ.స్పెక్టరు శ్రీ ఎ. ఆంజనేయులు, పట్టయస్.ఐ.స్పెక్టరు, శ్రీ యస్. శేషగిరిరావులు పై నేరస్తులను పట్టుకొని వారిపద్దనుంచి రూ. 1,000ల కిమ్మతుల సొత్తును స్వాధీనపరుచుకున్నారు.

తాటిపూడి రిజర్వాయర్ యకట్టు తగ్గింపు

ముఖ్యమంత్రికి రైతుల అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28: తాటిపూడి రిజర్వాయర్‌నుంచి నీరు సప్లయి చేయడం నిలుపుదల చేసినందుకు రైతులు నిరసన తెలియజేశారు.

విశాఖపట్నంలో పారిశ్రామిక అవసరాలకు నీరు సప్లయి చేయడానికి వ్యవసాయ కార్యకలాపాలకు నీటిసరఫరా నిలుపుదల చేసినట్టు శ్రీ జి. బి. అప్పారావు నాయకత్వాన ముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

రైతులు వెంటనే తమ ఆక్షేపణను అధికారులకు తెలియ జేశారు. కాని ప్రయోజనం శూన్యం. తాటిపూడి రిజర్వాయర్‌కింద ఆయకట్టును 40 వేల ఎకరాలనుంచి 13500ం ఎకరాలకు అధికారులు తగ్గించారు. వ్యవసాయాన్ని బ్రహ్మత్రిశ్రమగా గుర్తించకపోవడం దురదృష్టకరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో అయిదు లక్షల మందికి కేవలం వ్యవసాయం జీవనాధారం. వ్యవసాయం లేకపోతే పనిపాటలులేక పస్తుండవలసి వస్తుందన్నారు.

ఆయకట్టునుసరించి కాలువలను క్రమబద్ధంచేయాలన్నారు. ప్రతిసంవత్సరం జూలై 15కు ఇరిగేషన్ తూమును తెరవాలన్నారు.

---:o:---

పెరికెగూడెం సహకార పరపతి సంఘం కార్యవర్గం ఎన్నికలు

గుడివాడ, సెప్టెంబరు 28: పెరికెగూడెం సహకార పరపతి సంఘానికి శ్రీ కొల్లూరు బురామస్వామి అధ్యక్షులుగాను, శ్రీ బాదిసెట్టి నాగభూషణం ఉపాధ్యక్షులుగాను, శ్రీ పిండి అంజయ్యరెడ్డి కార్యదర్శిగాను, శ్రీ బోయిన వెంకటనాగేశ్వరరావు, శ్రీ కర్రి వెంకటేశ్వర్లు రెడ్డి, పిండి రామారావులు డైరెక్టర్లుగా ఎన్నికయినారు.

(శ్రీ యస్. సుబ్బరాజు, గుడివాడ కో—ఆపరేటివ్ సర్—రిజిస్ట్రారు పర్యవేక్షణలో పై ఎన్నికలు జరిగాయి.

---:o:---

ఏలూరులో చిత్రకళా ప్రదర్శన

ఏలూరు, సెప్టెంబరు 28: ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ వారు యువజన కిసాన్ కళామందిర్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక కళాకారుల చిత్రకళా ప్రదర్శనానికి శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి)

విస్సాకోడేరు ఎం. యితి సమితి (ఎళ్ళిమోడా వరి)లోని పాలకోడేరు గ్రామంలో ప్రాథమిక విద్యారంగంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఈ సంవత్సరం రాష్ట్రపతి బహుమతి పొందిన శ్రీ కొత్తపల్లి సూరయరాజు. వీరు ఇక్కడ 30 సం.ల నుంచి పని చేస్తున్నారు.

దక్షిణ అమెరికకు వెళ్ళుతున్న భారత ప్రధాని దరిలో ఈ నెల 21 న న్యూయార్క్‌లో ఆగినప్పుడు కెన్నెడీ విమానాశ్రయంలో భారత రాయబారి నవాబ్ అలియావర్ జంగ్, శ్రీమతి జంగ్, శ్రీయుతులు బి. పార్థసారథి, అహూజా (న్యూయార్క్‌లో భారత కాన్సుల్ జనరల్), అమెరికా చీఫ్ ప్రొటోకోల్ శ్రీ లిడిల్ డ్యూక్, న్యూయార్క్ గవర్నరు, మేయరు స్వాగతమిచ్చారు.

లఘు పరిశ్రమల జాబితా విస్తరణ

కేంద్రప్రభుత్వ యోచన: అఖిలభారత లఘు పరిశ్రమలమండలి సభలో మంత్రి వెల్లడి

కాకినాడ, సెప్టెంబర్ 28: లఘుపరిశ్రమం రంగానికి ప్రత్యేకంగా పరిశ్రమల జాబితాలో, ఆ రంగం ఏ ఏ వస్తువుల ఉత్పత్తిలో తన సమర్థతను నిరూపించుకున్నదో ఆ వస్తువులను చేర్చే నిమిత్తం, జాబితాను సవరించవలసిన్నట్లు కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల అభివృద్ధి, కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమ్మద్ నిన్న ఇక్కడ తెలిపారు.

చిన్న పరిశ్రమలకు అక్రమపైన పోటీనుంచి కొంతవరకు రక్షణ కల్పించడమే ఈ పర్యవసానాలకు కూడా ఆయన చెప్పారు.

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో చేర్చ నిమిత్తం గ్రామీణ, లఘు పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించేందుకు ప్రణాళికా సంఘం నూతనంగా మార్గదర్శక సూత్రాలు దృష్ట్యా ఈ ప్రతిపాదన అవసరమని ఏర్పడిందని శ్రీ అహమ్మద్ అఖిలభారత లఘు పరిశ్రమల మండలి 26 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వివరించారు.

విదేశీ ద్రవ్యం అంతగా అవసరం కాని పరిశ్రమలకు లైసెన్సు అవసరత రద్దుచేసి దృష్టితో పరిశ్రమల లైసెన్సింగ్ విధానాన్ని సడలించాలని ప్రభుత్వం తలపెట్టడం వల్ల నాలుగవ ప్రణాళికా కాలంలో భారీ పరిశ్రమలకు విస్తృతావకాశాలు ఉంటాయని మంత్రి చెప్పారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో లఘు పరిశ్రమం అభివృద్ధి కార్యక్రమం అమలుకుగాను కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో అన్ని సంస్థలు సమన్వయమైన కృషి జరుపవలసి వస్తుందని, ఈ పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం ప్రాధాన్యం ఇవ్వవలసిన పథకాలను పేర్కొంటూ, లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని తెల్పారు.

రాష్ట్ర ప్రణాళికల కేటాయింపుల విషయంలో లఘు పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతూ రాష్ట్ర ప్రణాళికల పెట్టబడిలో మూడు శాతం ఈ పరిశ్రమలకు కేటాయించడం సముచితమని శ్రీ అహమ్మద్ అన్నారు. భవిష్యత్తులో కేంద్రం సాధ్యమైన సాంకేతిక సహాయం అందజేయడానికి పరిమితం కాగలదని, అట్టి సహాయం రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చవలసని వివరించారు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి అనువుగా నిర్దిష్ట పన్ను విధానాలను అనుసరించే విషయం పరిశీలించేందుకు అఖిల భారత లఘు పరిశ్రమల మండలి ఒక తాత్కాలిక సంఘాన్ని నియమించడం హర్షణీయమని ఆయన అభిప్రాయపడారు.

అవుపూపమైన ముడి పదార్థాల సరఫరా, దిగుమతి లైసెన్సులు మంజూరుచేసే నిమిత్తం లఘు పరిశ్రమల వర్గీకరణాన్ని పునః పరిశీలిస్తున్నట్లు శ్రీ అహమ్మద్ చెల్లడించారు.

ఇటీవల పరపతి విధానాన్ని సడలించినందువల్ల, బ్యాంకులపై సమాజం అదుపువల్ల, లఘు పరిశ్రమలకు వివిధ రకాల పరపతి సదుపాయాలు వృద్ధి చెందగలవని, 1968 - 69 సంవత్సరంలో వాణిజ్య బ్యాంకులు లఘు పరిశ్రమలకు మరో రు. 25 కోట్లు అభింపజేయవచ్చునని కూడా ఆయన అన్నారు.

రైల్వే కమర్షియల్ క్లర్కుల దుస్థితి

ఎన్. పాపారావు వివరణ

విజయవాడ, సెప్టెంబరు 28: రైల్వే కమర్షియల్ క్లర్కులకు వారు నిర్వహించే విధులకు, బాధ్యతలకు తగ్గట్టుగా జీతభత్యాలను సవరించాలని యిక్కడ నిన్న జరిగిన విజయవాడ డివిజన్ రైల్వే కమర్షియల్ క్లర్కుల మహాసభ సందర్భంగా ఏర్పాటు చేయబడిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో జోనల్ అధ్యక్షులు శ్రీ ఎన్. పాపారావు తెలిపారు.

3వ తరగతి ఉద్యోగులకు తమకు వసతి గృహసౌకర్యాలు మొదలగు నిషయాలలో పుష్కల అసౌకర్యాలను తొలగించాలని ప్రమోషనుకు తగిన అవకాశాలు యివ్వాలని కూడా ఆయన పేర్కొన్నారు. కమర్షియల్‌క్లర్కు రిటైరయేవరకు కూడా కమర్షియల్‌క్లర్కుగానే ఉండవలసిన దుస్థితిలో వున్నాడని ఆయన పేర్కొన్నారు.

రైల్వేలు ఆదాయం సమకూర్చేది కమర్షియల్‌క్లర్కేనని, కమర్షియల్‌క్లర్కు సంపాదకునిగా, అకౌంటెంటుగా, కాషియర్‌గా తమ ఎద్దనున్న డబ్బుకు, వస్తువులకు తాపే బాధ్యులమని తమకు ఉత్తమ ఎరీక్షణలు స్వయం ఉన్నత పదవులు పొందటానికి అవకాశమేలేదని స్పష్టం చేశారు. తమ లెక్కలను తనికీ చేయటానికి మాత్రం ఆడిట్‌క్లర్కులను నియమిస్తారని విమర్శించారు.

---:o:---

పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిసంఘ వార్షికోత్సవం

విజయవాడ సెప్టెంబరు 28: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంజినీయరింగ్ విద్యార్థుల సంఘ 23వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ నాగార్జునసాగర్ కెనాల్సు సూపరింటెండింగు ఇంజనీయరు శ్రీ సి. హెచ్. జగన్మోహనరావు అధికోత్పత్తి సాధనకై గొట్టపు బావుల ప్రాముఖ్యతను ఉద్ఘాటించారు. ప్రజారోగ్యానికి డ్రయినేజి పథకాల ఆవశ్యకతను వివరించి భవిష్యత్తులో ఇంజినీయరింగ్ విద్యార్థుల స్థితిగతులను వివరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జేసుదాస్ డేవిడ్ స్వాగతం పలికి ముఖ్య అతిథికి పరిచయం చేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీ సాంబశివరావు వార్షిక రిపోర్టు సమర్పించారు. శ్రీ ఎన్. అప్పారావు (ఆర్ట్స్ కార్యదర్శి) వందన సమర్పణ చేశారు.

శ్రీయుతులు పి. మురళీమోహన్ డి. పి. రామరాజు ఎన్. భిక్షమ్ దర్శకత్వంలో ప్రదర్శింపబడిన భజంత్రీలు నాటకంలో కార్యక్రమం ముగిసింది.

రాజమండ్రిలో నవరాత్రి

పారిశ్రామిక వాణిజ్య ప్రదర్శన

రాజమండ్రి, సెప్టెంబరు 28: 1934 నుంచి యిప్పటివరకూ 44 సంవత్సరాలు ప్రతియేటా ఇక్కడ దేవీచౌకులో జరుపబడుతూవున్న దేవీనవరాత్రి ఉత్సవాలూ, ఆ సందర్భంలో 14 రోజులపాటు నిర్వహించే పారిశ్రామిక, వాణిజ్య సాంస్కృతిక ప్రదర్శనలూ ప్రారంభమైనవి.

శాసనసభ్యుడు శ్రీ బత్తుల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో పారిశ్రామిక ప్రదర్శనను రాజమండ్రి మరపాలక అధ్యక్షులు శ్రీ పాలూరి వీరభద్రరావు ప్రారంభోత్సవం జరిపారు. దసరా రోజులలో ప్రతి యేటా యీ దేవీచౌకు ఉత్సవాలు రాజమండ్రినేగాక యీ ప్రాంతానికే ఒక ప్రత్యేకత చేకూర్చాయంటూ స్వాగత నిర్వాహకులు శ్రీ బత్తుల మల్లికార్జునరావుకు వారి సహకార్యకర్తలను శ్రీ వీరభద్రరావు అభినందించారు.

ముందుగా శ్రీ బత్తుల మల్లికార్జునరావు స్వాగతం చెప్పారు. శ్రీ రంగ శంకరశాస్త్రి నవరాత్రుత్సవాల ప్రాశస్త్యము వివరించారు.

తంజావూరు బృందం నాట్య ప్రదర్శన చేశారు. రాత్రి నాటక విభాగానికి పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జూపూడి వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం జరుపగా పురపాలకసంఘ కార్యదర్శి శ్రీ జయరాం అధ్యక్షతవహించారు.

అక్టోబరు 5 వ తేదీవరకూ పారిశ్రామిక ప్రదర్శనతోబాటు రెండు వేదికలపై నిత్యమూ నాటక ప్రదర్శనలూ, భరతనాట్యములూ బహుకథలూ వుంటాయి. (స్వ. వి)

---:o:---

గుంటూరు జిల్లాలో డిపాజిట్ల సేకరణ

సహకార కేంద్ర బ్యాంకు ఉత్తరువు

తెనాలి, సెప్టెంబర్ 28: గుంటూరు జిల్లా సహకార, కేంద్రబ్యాంకు డిపాజిట్ల సేకరణ మహోత్సవ సందర్భంలో తెనాలి, రేపల్లె ప్రస్తుతం జరుగుచున్న డిపాజిట్ల సేకరణలో దాదాపు హెచ్చు మొత్తమును డిపాజిట్లు చేసినందుకు బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ పాండుగు సాంబశివరావు కృతజ్ఞతను తెలియజేస్తూ, శ్రీశైలం దేవస్థానం బోర్డు వారు చాలా హెచ్చుమొత్తమును డిపాజిట్లు చేసినందుకు ప్రత్యేకంగా బోర్డువారికి శ్రీ కపిలవాయి కాశీనాథరావు జిల్లాబ్యాంకు పాలకవర్గం తరపున తమ కృతజ్ఞతను పత్రికా ముఖంగా తెలియజేయుచున్నారు. అక్టోబరు నెల ఆరునకు శ్రీ కాసు వెంగళరెడ్డి మంత్రి శ్రీ వెనిగళ్ల సర్వనారాయణరావు నాయకత్వాన 61 లక్షల రూపాయలు సేకరించాలని ప్రయత్నములు జరుగుచున్నవి. యిప్పటికి దాదాపు 11లక్షలు సేకరణ జరిగినది. 5వ తేదీ, 6 తేదీలలో సమితిలో మంత్రి శ్రీ లోట రామస్వామి అధ్యక్షతన సేకరణ మహోత్సవం జరుగుతుంది. పంచాయతీ అధ్యక్షులు సహకార సోదరులు వారివారి డిపాజిట్లు చేసి సహకారోద్యమమును ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ. వి.)

---:o:---

జుఝువరం సహకారసంఘం ఎన్నికలు

జుఝువరం, సెప్టెంబరు 28: జుఝువరం శ్రీ రామా సహకార పరపతి సంఘం యెన్నికల మహాజనసభ ఇటీవల సంఘం కార్యాలయం వద్ద జరిగింది. రెండు వందలమంది సభ్యులు హాజరయ్యారు.

శ్రీ రావెళ్ల హనుమంతరావును అధ్యక్షులుగాను, శ్రీ జన్ను లక్ష్మీనారాయణను ఉపాధ్యక్షులుగాను, శ్రీ పసుపులేటి నారాయణరావును కార్యదర్శిగాను, మట్టా వెంకటేసు, జొన్నంగడ్డ బంగారు, వీరంకి ప్రకాశరావు, జెల్లకొండ కోటేశ్వరరావులను డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కాంతులు కోరుచున్నారా?

వాటికి పత్రికే

బరిగ్ పండు క్రీస్తు ప్రభువు పరిచర్యలో పట్టుకొని నుండియుగ కొత్త సృష్టియగు వాక్యము రూపిణియై నిత్యమవ మరి మరి నంతరింగానరి నాకు దుఃఖము కలుగుచున్నది!

పరలగ నూత్న మానాయు పుణ్యులకు వాక్యాన క్రీస్తు రాజు!!

(2 కొరింథి 5:517

నిముక్రిను జీవిత చరిత్ర (అల్పపుస్తకము) తప్పక చదువుదువా? అట్లైన ఈ క్రింద అడ్రసుకు వ్రాయండి.

జీవితప్రకాశ్ పాఠశాల, రామాయపట్టణము, నెల్లూరుజిల్లా.

అఖిల భారత పాల పోటీలు

పోటీస్థలం. 1. సుందరపేట—పూర్వపు రామచంద్రపురం 1968 అక్టోబరు 17, 18, 19 తేదీలలో
2. గుడ్లవల్లేరు—కృష్ణా జిల్లా 1968 నవంబరు 15,16, 17 తేదీలలో
3. గుంటూరు—గుంటూరు జిల్లా 1968 నవంబరు 18, 19, 20 తేదీలలో

ఎక్కువ పాలు ఇచ్చే పశువులకు విలువైన బహుమతులు

1. మొదటి బహుమతి	....	....	రూ. 2,000 లు
2. రెండవ బహుమతి	....	....	రూ. 1,000 లు
3. మూడవ బహుమతి	....	....	రూ. 500 లు

పోటీలో పాల్గొనే పశువుల సంఖ్య 50 కంటే ఎక్కువగా ఉన్నట్లయితే, అదనంగా రూ. 250 లు విలువ చేసే ఒక కప్పు బహుమతి యివ్వబడును.

పాలపోటీలో చేర్చబడే పశువుల పాలదిగుబడి అర్హతలు కనీసం

1. ఒంగోలు జాతి ఆవులలో	....	9 కిలోగ్రాములు
2. గేదెలలో	....	16 కిలోగ్రాములు
3 సంకరజాతి ఆవులలో	....	23 కిలోగ్రాములు

పూర్తి వివరాలకు:
1. ప్రభుత్వ పశువుల అభివృద్ధి మండలి తూర్పు గోదావరి జిల్లా,
2. ప్రాంతీయ సంచార పశుగణాభివృద్ధి కేంద్రము, గుడ్లవల్లేరు, కృష్ణాజిల్లా.

అమూల్యమైన మంచి సీటు

హెక్టార్

విశిష్టమైన రకము...
సరసమైన ధర

హెక్టార్‌కు విశిష్టమైన సీటుకు ఉండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయి అయినా సరసమైన ధరే నిర్ణయించబడింది. అతి సున్నితమైన చర్మంతో తయారుచేయబడి దిట్టంగా మెత్తగా ఉంటుంది. చూడండి సైకిల్ తొక్కటంలో అత్యధిక సౌఖ్యాన్నిచ్చేటట్టుగా సీటు డిజైను కావింపబడినది.

మీరు సైకిల్ కొంటే హెక్టార్ వాడండి. మీ సీటును మార్చినప్పుడు హెక్టార్ వాడండి.

హెక్టార్
—దానికదేసాటిగల విశిష్టమైన సీటు

భారతదేశంలో తయారీ
ది రైట్ స్వాడిల్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రూడు, మద్రాసు-53
ప్రొప్రైటర్లు:
ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు-1.
చిన్న మొత్తాల సేకరణలో అదాచేయండి

JWT-WS-3781

ఇతర రాష్ట్రాల రాఫిల్సు నిరోధం

రాష్ట్ర సంక్షేమశాఖ అధికారి విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబర్ 28: మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల 'రాఫిల్స్' రీతి ప్రచారం చేయరాదు, టిక్కెట్లు విక్రయించరాదు అని నిషేధం ఉన్నా, ప్రతిరోజు ప్రచారం, విక్రయం బహిరంగంగానే జరుగుతోందని, దీన్ని తీవ్రంగా నిరోధించి అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజా సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ టాకూర్ హరిప్రసాద్ ఈ రోజు ఇక్కడ ప్రకటించారు. ప్రజలందరుకూడా ఇందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సంవత్సరం ఆంధ్రదేశంలో కుష్ఠు వ్యాధినివారణ, అ వ్యాధి రాకుండా పరిశోధనా కృషి, ఆ వ్యాధి బాధితులకు వృత్తి వసతి కల్పించటం కోసం మొత్తం 2 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడుతోందని, అందులో ఆంధ్ర ప్రభుత్వం 22 లక్షలు, మిగతాది కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అని తెలియజేశారు.

దేశంలో కల్లా ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలోనే ఈ వ్యాధి విపరీతంగా వ్యాపించిందని, అంధ్రప్రదేశ్‌లో 5 జిల్లాలలోనే ఈ వ్యాధి ఉధృతంగా ఉందని ఆయన తెలియజేశారు.

శ్రీ చెరుకూరు పూర్ణచంద్రరావు మాతృవియోగం

విజయవాడ, సెప్టెంబరు 28: విజయా పిక్చర్స్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ చెరుకూరు పూర్ణచంద్రరావుగారి తల్లి శ్రీమతి వెంకట సుబ్బమ్మగారు 27 వ తేది ఉదయం పూర్ణచంద్రరావుగారి స్వగృహంలో కాలధర్మం చెందారు. వీరి వయస్సు 90. ఇద్దరు కుమారులు కలరు.

హైదరాబాద్, సెప్టెంబర్ 28: కడప జిల్లా తెల్లంవారిపల్లి గ్రామంలో గత బుధవారంనాడు ఒక కుటుంబంలో సంభవించిన కలహం ఫలితంగా ఆ ఇంటి అల్లుడు, మామ మీద నాటు బాంబు విసిరాడని నిన్న ఇక్కడికి వార్త అందింది.

ఆ బాంబు గోడను ఢీకొని పేలిపోయిందనీ, ఎవరూ గాయపడలేదనిఆవార్త తెలుపుతున్నది.

మీ గృహమును అద్భుతంగా మంచుటకు

Spartan Acrylic

యెమల్షన్ పెయింటు ఉపయోగించండి

Spartan
The Hallmark of quality

మీరు స్పార్టన్ అక్రిలిక్ యెమల్షన్ పెయింట్ ఉపయోగించి, మీ గృహము అత్యంత ఆధునికంగా, అద్భుతంగా ఉండేట్లు చేయగలరు. పడకగది, అతిథులగది, యింకా యింటిలోని అన్ని భాగాల్ని నేటికాలమునకు తగినట్లు స్పార్టన్ అక్రిలిక్ యెమల్షన్ పెయింటులో కొత్తదనాన్ని పొందుతాయి.

తయారుచేయువారు:
అడిసన్స్ పెయింట్స్ & కెమికల్స్ లి॥
సెంబియం మద్రాస్—11.

APC-169-A

ఉథాంట్ సూచనకు అమెరికా తిరస్కృతి

నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం అవసరం లేదని భావన

వాషింగ్టన్, సెప్టెంబర్ 28

నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేసిన ప్రతిపాదనను అమెరికా విన్నా తిరస్కరించింది

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ న్యూయార్క్‌లో బ్రిటిష్, సోవియట్, ఫ్రెంచి విదేశాంగ మంత్రులతో విడివిడిగా సమావేశాలు జరపడానికి తలపెట్టారని, ఈ సంభాషణలవల్ల ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి దృష్టిలోవున్న సమస్యలపై చర్చకు తగిన అవకాశం ఏర్పడుతుందని ఒక ప్రతినిధి చెప్పారు

అయితే విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రాబర్ట్ మక్‌లోస్కీని ప్రశ్నించగా, ఉథాంట్ ప్రతిపాదనపట్ల అమెరికా సుముఖంగా లేదన్న విషయం స్పష్టంగా తెలియజేయడానికి నిరాకరించారు.

రాగల రెండు వారాలలో శ్రీ రస్క్ ఇతర విదేశాంగ మంత్రులతో జరిపే చర్చలు చాలాసన్న వ్యాఖ్యానం మాత్రం చేయగలనని ఆయన అన్నారు.

దేశీయ, విదేశీయ మార్కెట్టుకు తగ్గట్టుగా పొగాకు ఉత్పత్తి

ఎగుమతుల ప్రోత్సాహకమండలి సభలో కేంద్ర ఉపమంత్రి క్వెరిషి సూచన

మద్రాసు, సెప్టెంబరు 28: దేశీయ, విదేశీయమార్కెట్లఅవసరాలకుఅనుగుణంగాపొగాకు నాణ్యతను ఉత్పత్తిని అభివృద్ధిపరచాలని కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ క్వెరిషీ నిన్న ఇక్కడ నొక్కి చెప్పారు. భారతదేశం నాణ్యమైన పొగాకు నిలకడగా సరఫరా చేయగలదన్న విశ్వాసం విదేశీ కొనుగోలుదారులకు కలిగించడం అవసరమని కూడా ఆయన తెల్పారు.

పొగాకు ఎగుమతి ప్రోత్సాహక మండలి 12 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉపమంత్రి ఈ సూచనలు చేశారు.

పొగాకు కిగరిష, ధర రాబట్టుకునేందుకు ఉమ్మడిగా పేరం ఆడే పద్ధతి అనుసరించాలని ఆయన సూచించారు.

1973–74 సంవత్సరంనాటికి మొత్తం 7.8 కోట్ల కిలో గ్రాముల పొగాకు ఎగుమతి చేయాలన్న లక్ష్యాన్ని ప్రస్తావించి, దీనివల్ల దాదాపు రు 45 కోట్లు విలువచేసే విదేశీ ద్రవ్యం లభ్యం కాగలదన్నారు.

పొగాకు మూలంగా రైతులకు సుమారు రు 70 కోట్లు ఆదాయం వస్తున్నదనీ, రు 30 కోట్లు విలువచేసే విదేశీద్రవ్యం సమకూరుతున్నదనీ, కేంద్ర ప్రభుత్వ కోశాగారానికి రు 100 కోట్లకు పైగా లభిస్తున్నదనీ ఆయన వివరించారు.

పొగాకు ఎగుమతుల ప్రోత్సాహక మండలి అధ్యక్షుడు డా. ఎం. ఎస్. పటేల్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, 1967–68 సంవత్సరంలో పొగాకు ఉత్పత్తి పోత్సాహకరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలో పొగాకు ఉత్పత్తి 6.0 శాతం మాత్రమే అభివృద్ధికాగా, భారతదేశంలో 17.5 శాతం మేరకు పెరిగిందని ఆయన వివరించారు.

1967–68 సంవత్సరంలో భారతదేశం రు. 34.85 కోట్లు విలువచేసే 5 కోట్ల 54 లక్షలకిలో గ్రాములపొగాకునిగుమతిచేసిందనీ, ఈ సరుకు అంతకు మునుపు సంవత్సరంలో ఎగుమతి అయిన దానికంటే కోటీ 70 లక్షల కిలో గ్రాములు ఎక్కువనీ కూడా శ్రీ పటేల్ తెల్పారు.

అన్నిముఖ్యకేంద్రములలో 11-10-68 విడుదల!
హత్యచేసినవెవరో ఈపాపకు తెలుసు.
కాస్త చెప్పవేదు



బి.ఆర్.ఫిలింస్
సామరాజ్ ఈస్ట్‌మన్ కలర్
బి.ఆర్.చోప్రా సస్పెన్సు చిత్రం
శ్రీదుర్గా సినీ వితరణ

ఐ. డి. ఏ. ఋణ సహాయ చర్యల పునఃప్రారంభానికి కృషి

ప్రపంచబ్యాంకి వార్షిక సమావేశంలో భారత్ వైఖరిపై మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:

అంతర్జాతీయ అభివృద్ధి సంఘం నిధులకు సంబంధించి అమెరికా తన వాటా మొత్తాన్ని యిచ్చినా, ఇవ్వకపోయినా తేలికయిన షరతుల మీద ఋణాలు యిచ్చే ఆ సంఘం పరిఅయిన చిత్తశుద్ధితో తన కార్యకలాపాలను ప్రారంభించేటట్లు చూడడానికి భారతదేశం అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకుల వార్షిక సమావేశంలో లాంఛనప్రాయంగా కృషి చేస్తుంది.

ప్రపంచబ్యాంకికి అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంఘం బడుగు దేశాలకు ఎక్కువ నష్టరేటుతో ఋణాలను మంజూరుచేస్తోంది. అయితే దాదాపు పదికోట్ల డాలర్లమేరకు రెండవదఫాగా ఐ. డి. ఏ. నిధులను భర్తీచేయాలని దాని డైరెక్టర్‌బు కోరడంతో సంవత్సరం క్రితంనుంచి ఐ. డి. ఏ. బొక్కసం ఖాళీగా వుండిపోయింది.

ప్రధాన దాత అయిన అమెరికా సెనేట్ ఆమోదం యింకా లభించని కారణంగా తన వాటా మొత్తాన్ని విరాళంగా యివ్వకపోవడంతో నిధుల భర్తీ జరుగలేదు.

ఐ. డి. ఏ. ఋణాలను ఎక్కువగా పొందేది భారతదేశం అయినందువల్ల ఈ పరిణామం మూలంగా ఎక్కువదెబ్బ తిన్నది కూడా భారతదేశమే అయింది.

ఐ. డి. ఏ. నిధులభర్తీ వ్యవహారం తమకు చాలా ముఖ్యమైన విషయమని భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ లండన్‌లో జరిగిన కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశంలో తెపారు.

"1967—68 లో పారిశ్రామిక ప్రాజెక్ట్ యానంలో భారత్‌కు సహాయం చేయగలమని ఐ. డి. ఏ. హామీనం చేసింది. అయితే యిది వెరవేరని నాగ్దానంగానే వుండిపోయింది. ఈ ఏడాది కూడా ఐ. డి. ఏ.కు కరవుసంవత్సరంగా కన్పిస్తోంది" అని శ్రీ దేశాయ్ అన్నారు.

"ప్రస్తుత పరిస్థితిలో ఈ అతిక్లిష్ట స్థితిని కొంతగానైనా సవరించడానికి కామన్వెల్త్ ఒక పని చేయవచ్చు. అదేమిటంటే అమెరికా వాటా లభించి నిధులు భర్తీఅయ్యేలోపుగా రానున్న మాసాలకు ఒక కార్యావరణ పథకాన్ని కామన్వెల్త్ రానున్న అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు సమావేశంలో సిఫారసు చేయవచ్చు. రెండవదశ నిధులకు తాము వాగ్దానం చేసిన సొమ్మును నెలలు, సంవత్సరాలు గడిచిపోకుండా ఉపయోగించాలని ఐ. డి. ఏ.కు చెందిన కామన్వెల్త్ సభ్యులు అభ్యర్థించవలసినదానికి ఏదైనా నాకారణంవున్నదా? అని ఆయన అడిగారు.

అధినాయక సభకు ఉథాంట్ సూచన

సమితిలో పెక్కు రాజ్యాల మద్దతు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 28: ప్రాగ్—పశ్చిమ రాజ్యాలమధ్య ఉద్రిక్తతను సడలించి, అణ్వస్త్రయుద్ధ ప్రమాదాన్ని తగ్గించే ప్రయత్నంగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నాలుగు అగ్రరాజ్యాల అధినేతల సమావేశం కావాలని చేసిన ప్రతిపాదనకు ఐక్యరాజ్యసమితిలో నేడు బాగా మద్దతు లభించింది

అయితే అధినాయక చర్చలకు నాందిగా, సమితి సర్వప్రతినిధిసభ ప్రస్తుత సమావేశాలలో అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులు సమావేశం కావాలని ఉథాంట్ చేసిన సూచనపై అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు వెంటనే ఎట్టి వ్యాఖ్య చేయలేదు

ఉథాంట్ సూచనపట్ల పెక్కు చిన్న రాజ్యాలు సముఖత వ్యక్తం చేశాయి.

సమితి ప్రధాన కార్యదర్శి ప్రతిపాదనను పరిశీలిన సమితి తమ తమ రాజధాని నగరాలకు పంపడం జరిగిందనీ, తొలి వ్యాఖ్యలు అక్కడి మీదటే రాబోవే సమితిలోని నాలుగు అగ్రరాజ్యాల అధికారులు తెల్పారు.

—:o:—

గౌహతి, సెప్టెంబర్ 28: నాగభూమి జాతీయోద్యమ నాయకుడు శ్రీ జాసూనీకే అంగామి, ఆయన భార్య నిన్న ఒక జీపు ప్రమాదానికి లోనైనారు

షిల్లాంగ్‌నుండి కోహిమాకు వారు ప్రయాణం చేస్తున్న జీపు ఒక ట్రక్కు లోకి ఢీకొన్న పరిణామంగా ఈ ప్రమాదం సంభవించింది

శ్రీ అంగామికి తగిలిన దెబ్బలు చిన్న దెబ్బలని తెలుస్తున్నది.

ఏ జ యా వా డ లో
12-10-68 న సాయంత్రం 7 గంటలకు
గొప్ప ప్రారంభం!
భారత్ సర్కస్
(ఆసియాలోకల్లా పెద్ద సర్కస్)
లబ్బీపేట పశువుల ఆసుపత్రివద్ద.



రోజూ 2 ఆటలు రా॥ 6-30 రా॥ 9-30 గంటలకు
శని, ఆది, సెలవు దినములలో 3 ఆటలు
రా॥ 3, 6-30, రా॥ 9-30 గంటలకు.
ఎక్కడిసర ప్రేక్షకులతో ఇప్పుడు
భీమవరంలో నడుస్తోంది
SUVARNA

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3 Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 6667 5226.